నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

బన్సీలాల్‌పేట్ మెట్ల బావిని ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 5: హైదరాబాద్ నగరంలోని బన్సీలాల్‌పేట్ మెట్ల బావిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. నాటి వైభవాన్ని కళ్లకు కట్టేలా బావిని పునరుద్ధరించారు. ఈ బావిని 3 శతాబ్దాల క్రితం నిర్మించారు. సహిత స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ బావిని జీహెచ్ఎంసీ పునరుద్ధరించింది. పురాతన బావికి మరమ్మతులు చేసి ఆధునీకరించారు. దీంతో మెట్ల బావి కొత్త అందాలు సంతరించుకుంది. అనాటి చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు కార్యాచరణ చేపట్టారు.

హైదరాబాద్ మంగళవారం 6-12-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 91 పేజీలు:6 వెల: రూ.1/-

6వ తేదీన తమ ముందు హాజరుకాలేను - నోటీసులు ఇచ్చిన సీబీఐకి కల్వకుంట్ల కవిత ట్విస్ట్

హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఢిల్లీ మద్యం కేసులో రేపు 6వ తేదీన తమ ముందు హాజరుకావాలని నోటీసులు ఇచ్చిన సీబీఐకి కల్వకుంట్ల కవిత ట్విస్ట్ ఇచ్చింది. మంగళవారం విచారణకు హాజరు కాలేనని సీబీఐకి లేఖ రాసింది. ఈ మేరకు ఆ లేఖ విడుదల చేసింది. ముందుగా ఖరారైన కార్యక్రమాల కారణంగా హాజరుకాలేనని లేఖలో కవిత పేర్కొన్నారు. ఈనెల 11 12 14 15 తేదీలలో అందుబాటులో ఉంటానని తెలిపారు.సీబీఐ నుంచి నోటీసు అందగానే హైదరాబాద్ లోని తమ ఇంట్లో విచారణకు సిద్ధమని ఇటీవల కవితి ప్రకటించారు. సీబీఐకి కవిత లేఖ రాశారు. ఎఫ్ఐఆర్ తోపాటు ఫిర్యాదు కాపీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సంబంధిత అనుబంధ కాపీలను ఇవ్వాలన్నారు.శనివారం ఉదయం ప్రగతి భవన్ కు వెళ్లి తన తండ్రి సీఎం కేసీఆర్ తో తనకు వచ్చిన నోటీసులపై చర్చించారు.

ఈ సందర్భంగా పలువురు న్యాయనిపుణులతోనూ కేసీఆర్ మాట్లాడినట్టుగా తెలుస్తోంది. ఈ సమావేశంలోనూ ఫిర్యాదు ఎఫ్ఐఆర్ డీటైల్స్ కాపీలు తీసుకోవాలని లేఖ రాయాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఈ మేరకు కవిత లేఖ రాశారు. సమాచారాన్ని మీడియాకు ఇచ్చారు.ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు ఈడీ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. సీబీఐ నోటీసులు జారీ చేసింది. సీబీఐకి కేంద్ర హోంశాఖ ఇచ్చిన ఫిర్యాదు కాపీతోపాటు దాని ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని తనకు అందించాలని కోరారు. సాధ్యమైనంత త్వరగా సంబంధిత కాపీలను అందించాలని పేర్కొన్నారు.దీంతో సీబీఐ అధికారులు వెబ్ సైట్ లో ఎఫ్ఐఆర్ కాపీ ఉందని ఈమెయిల్ ద్వారా ఆమెకు తెలిపారు. దీనిపై స్పందించిన కవిత.. మళ్లీ సీబీఐకి లేఖ రాశారు. సీబీఐ వెబ్ సైట్ లో ఎఫ్ఐఆర్ కాపీని క్షుణ్ణంగా పరిశీలించాను. అందులో నా పేరు లేదు. అయినా విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నా.. ముందుగా ఖరారైన కార్యక్రమాల దృష్ట్యా మంగళవారం 6వ తేదీన విచారణకు హాజరుకాలేదు. ఈనెల 11 12 1415 తేదీలలో అందుబాటులో ఉంటానని తెలిపారు.సీబీఐ విచారణకు చెప్పిన టైంకు రానని కవిత చెప్పిన నేపథ్యంలో ఇప్పుడు సీబీఐ ఏం నిర్ణయిస్తుంది? ఎలాంటి స్టెప్ వేస్తుందన్నది ఆసక్తి రేపుతోంది.

సాయంత్రం 5 గంటలకల్లా 58.68 శాతం పోలింగ్: ఈసీ

అహ్మదాబాద్, డిసెంబర్5: గుజరాత్‌లో రెండో దశ (చివరి దశ) అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉదయం నుంచి సాయంత్రం వరకు మందకొడిగా కొనసాగింది. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా.. ఓటర్ల నుంచి పెద్దగా స్పందన కనిపించలేదు. ఎక్కడా భారీ క్యూలైన్‌లు కనిపించలేదు. దాంతో పోలింగ్ శాతం చాలా తక్కువగా నమోదైంది.

సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 58.68 శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. కేంద్రం ఎన్నికల సంఘం ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే, వివిధ పోలింగ్ బూత్‌లలో నిర్ణీత గడువు ముగిసే సమయానికి (ఐదు గంటల తర్వాత) కొంత మంది లైన్‌లలో ఉండటంతో పోల్ పర్సెంట్ కొద్దిగా పెరిగే అవకాశం ఉన్నదని ఈసీ తెలిపింది.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలి - అదనపు కలెక్టర్ రాజర్షి షా

సంగారెడ్డి, డిసెంబర్ 5(నేటినిజం ప్రతినిధి): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో 47 దరఖాస్తులు వచ్చాయని, రెండు పడక గదుల ఇండ్లకు, వికలాంగులు, వృద్ధాప్య పింఛన్లకు సంబందించిన దరఖాస్తు లు ఎక్కువగా వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా రాజార్షి మాట్లాడుతూ ప్రజావాణితో అర్జీ దారుల సమస్య ల పరిష్కారానికి మరింత వేగంగా సేవలు అందించాలన్నారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకొని పరిష్కరించాలని తెలిపారు. పరిష్కారం అయిన, కాకపోయినా ఆయా సమాచారాన్ని దరఖాస్తుదారులకు వివరంగా తెలియపరచాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు , కలెక్టరేట్ ఏ ఓ, తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం

కలం॥ ఊహించిన లిఖిత స్త్రీకోటలు
మ్రోగించిన పాల్గొనుచు విజయపు మధురిమ తరుగక్
చూపించిన వాకట గొంటడుకు
కొలిచిన్నయుపై తెలుగిడి చుట్రుల్ చాపునోన్॥

(డిసెంబర్ 6 రుద్రప్రతాప్‌సింగ్ క్రికెట్ పుట్టిన రోజు...)

-రాధశ్రీ

సెల్:9494481210

అంబేద్కర్ అందరివాడు ఆరాధనీయుడ ఆదర్శప్రాయుడు- మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 5: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడని, ఆరాధనీయుడని.. అందరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కొహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణకు కృషి చేసిన సంఘాలు, గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో దేశంలోని ఎన్నో కులాలు, మతాలకు చెందిన వారంతా కలిసి ఉండడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనని చెప్పుకోక తప్పదన్నారు. అన్నివర్గాలు బాగుపడాలని, ముందుకు రావాలనే ముందుచూపుతో స్వీయ అనుభవంతో చేసిన ఆలోచనలన్నారు.నేటి విద్యార్థి లోకం, సమాజం ఆదర్శంగా తీసుకోవాలని, వీధిదీపాల కింద చదువుకొని విదేశాలకు వెళ్లి.. రాజ్యాంగం రాసి ఈ స్థాయికి వచ్చేరంటే దేశానికి ఎంతో ఆదర్శవంతం అన్నారు. ప్రపంచంలో అత్యంత విగ్రహాలు కలిగిన మహానేత అంబేద్కదర్ అన్నారు. సమాజసేవ, సమాజ హితం, సమాజం కోసమై ఆలోచించే వారు చాలా తక్కువ మంది ఉంటారని, అందులో పెద్దగా చెప్పుకునేది అంబేద్కర్ గురించి మాత్రమేనన్నారు. విద్య అనేది ఎంత ముఖ్యమో సమాజానికి చాటి చెప్పిన మహానేత అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని స్ఫూర్తినిచ్చిన నేత అన్నారు.2014-15లో రాష్ట్రంలో గురుకులాలు 298 మాత్రమే ఉండేవని, సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి 1,021కి పెంచారన్నారు. 2014లో 1,12,667 మంది విద్యార్థులు మాత్రమే ఉంటే.. ఇవాళ ఈ సంఖ్య 5,40,366కి పెరిగిందన్నారు. నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి జాతి సంపదగా ఉపయోగపడతారని సీఎం కేసీఆర్ విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో మహిళల కోసం 50 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. మహిళల గురించి గొప్పగా ఆలోచించి ఉన్నత స్థాయిలో ఉంచాలనే లక్ష్యంతో కేసీఆర్ సర్కారు ఆడపిల్ల చదువు కోసం ఖర్చు చేస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించినట్లు తెలిపారు. 'మన ఊరు ? మనబడి' కార్యక్రమంలో ప్రతి పాఠశాలను బాగు చేసుకోవడంతో పాటు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా విజ్ఞానాన్ని అందించేందుకు డిజిటల్ క్లాస్ రూమ్, ఇంటర్నెట్ సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి తోడుంటానని, ఎల్లవేళలా శాయశక్తులా కష్టపడుతానని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, స్థానిక ఎమ్మెల్యే సతీశ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, కల్వర్టులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేయాలి : మంత్రి ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 5: రాష్ట్రంలో రోడ్లు అద్దంలా ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల జరిగిన సమావేశంలో ఆదేశించారని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో అన్ని జిల్లాల ఎస్ఈలు, ఈఈలతో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

గత రెండు సీజన్లలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకొని వారు ప్రతిపాదించిన రోడ్లు పరిగణనలోకి తీసుకొని బాగు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖఖీ(వీరియాడికల్ రెన్యువల్), ఈఆఖీ(ఫ్లడ్ డ్యామేజ్ రోడ్స్) కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 2,500 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు. ఈ నెల 15 లోపు వర్క్ అగ్రిమెంట్స్ పూర్తయి పనులు ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు. కేసీఆర్ ఆదేశాల ప్రకారం వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టుల పునరుద్ధరణ పనులు వేగంగా నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రోడ్లు భవనాలు శాఖ సెక్రెటరీ శ్రీనివాస రాజు, ఈఎన్సీ రవీందర్ రావు పలువురు ఆర్ అండ్ బీ అధికారులు పాల్గొన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయితే లక్ష ఎకరాలకు సాగునీరు : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 5: గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయితే లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని, 50వేల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్ర పాత భవనం అభివృద్ధి, 50 పడకల ప్రభుత్వ మాతాశిశు ఆసుపత్రి భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే ఉచిత డయాలసిస్ కేంద్రం-రక్త శుద్ధీకరణ కేంద్ర ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హుస్నాబాద్ ఆసుపత్రికి ఇక 100 పడకల ఆసుపత్రిగా మారిందని, 2.85లక్షలతో డయాలసిస్ ప్రారంభించుకున్నామన్నారు. ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్ కోసం రూ.2కోట్ల మంజూరు చేశామన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టు మిగిలిన భూ సేకరణకు రూ.23 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రాజెక్టు పూర్తి చేసేందుకు, రైతుల ప్రయోజనాల కోసం రాజకీయ నాయకులను కోరుతున్నారన్నారు. రాజకీయాల కోసం కాకుండా.. రైతుల కోసం ఆలోచించాలని, ప్రాజెక్టు పనులు అడ్డకోవద్దని, అన్ని వర్గాలు సహకరించాలని కోరారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో 3 ఎంసీహెచ్‌లకు ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. వాటిలో మొదటిది హుస్నాబాద్, తెలంగాణ రాష్ట్రం రాకముందు మూడు డయాలసిస్ కేంద్రాలు ఉండేవని, ఇవాళ 102 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీశ్, జడ్పీ చైర్మన్ రోజాశర్మ, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

కాలేజీ కోర్సులు చదువే విద్యార్థుల స్కాలర్షిప్పులను 20 వేలకు పెంచాలి

హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కాలేజీ కోర్సులు చదువే విద్యార్థుల స్కాలర్షిప్పులను 5500 నుండి 20 వేలకు పెంచాలని ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ కోర్సులు చదివే బీసీ/ఇఅ విద్యార్థుల పూర్తి ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వేలాదిమంది విద్యార్థులు నేడు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ కార్యాలయం ముట్టడించారు.

లక్డికాపుల్ నుంచి ఖైరతాబాద్ లోని మంత్రి చాంబర్ వరకు భారీ ర్యాలీజరిపారు. ఈర్యాలీలోఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, అంజి, నీల కటేష్, సతీష్, అనంతయ్య, రాజ్ కుమార్, చంటి ముదిరాజు, భాస్కర్, నిఖిల్ తదితరులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీల సమస్యలపై చర్చించడానికి ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరల ప్రకారం డి ? స్కాలర్ షిప్ లను 5500 నుంచి 20వేలకు పెంచాలని కోరారు. అలాగే కాలేజీ కోర్సులు ముఖ్యంగా ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంబీఏ ఎంసీఏ, పీజీ, డిగ్రీ కోర్సులు చదివే విద్యార్థుల పూర్తి ఫీజులు చెల్లించాలని కోరారు. ఇంజనీరింగ్/ఎంబీఏ/ఎంసీఏ/పీజీ/డిగ్రీ/ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని కోరారు. ఎస్.టి/ఎస్.సి/మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బిసి/ఇబిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని కోరారు. ర్యాంకు నిభంధన ఎత్తివేసి మొత్తం ఫీజులు మంజూరు చేయాలని కోరారు.

దేశభాషలందు తెలుగు లెస్స: కొనియాడిన రాష్ట్రపతి

విజయవాడ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఆంధ్రప్రదేశ్ ఎన్నో విశిష్టతలకు నెలవని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. నాగార్జున కొండ, అమరావతి ఆధ్యాత్మిక కేంద్రాలుగా విలసిల్లుతున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా వంటి నదులు రాష్ట్రాన్ని పునీతం చేశాయన్నారు. విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ప్రభుత్వం తరఫున పౌరసన్మానం చేశారు. గవర్నర్ బిశ్వభూషన్.. రాష్ట్రపతిని సత్కరించి మెమెంటో అందజేశారు. అనంతరం రాష్ట్రపతి మాట్లాడుతూ.. రాష్ట్రానికి చెందిన కూచిపూడి నృత్యం దేశవ్యాప్త ఖ్యాతి గడించిందన్నారు.తెలుగు భాష, సాహిత్యం దేశ ప్రజలందరికీ సుపరిచితమని రాష్ట్రపతి అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని కొనియాడారు. దేశంలోని అన్ని భాషల్లో తెలుగు శ్రేష్టమైనదని చెప్పారు. కవిత్రయం నన్నయ, తిక్కన, ఎర్రనను సర్మించుకున్నారు. మొల్ల, దుర్గాభాయ్, సరోజినీ నాయుడు వంటి మహనీయుల గొప్పదనాన్ని కీర్తించారు.మొల్ల రామాయనం పేరుతో మహాకావ్యం రచించారని, దానికి భారతీయ సాహిత్యంలో అగ్రస్థానం దక్కిందని వెల్లడించారు. గురజాయ రచించిన కన్యాశుల్కం నాటకం ప్రజల మన్ననలు పొందిందని చెప్పారు. దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ స్వాతంత్ర్య సంగ్రామంలో తనవంతు పాత్ర పోషించారని తెలిపారు. ఆంధ్ర మహిళా సభను స్థాపించారన్నారు. సరోజినీ నాయుడు ఉప్పు సత్యాగ్రహంలో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు.

బన్సీలాల్‌పేట్ మెట్ల బావి ప్రారంభం.. నేపథ్యం ఇదీ..



హైదరాబాద్, డిసెంబర్ 5: శతాబ్దాల చరిత్ర ఉన్న మెట్ల బావులు మన సంస్కృతిలో భాగం. అయితే దశాబ్దాలుగా నిరాదరణకు గురై..రూపురేఖలు కోల్పోయిన వీటి పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నది తెలంగాణ ప్రభుత్వం. హైదరాబాద్ చారిత్రక వైభవానికి సజీవ సాక్ష్యాలుగా నిలిచే మెట్ల బావుల పరిరక్షణకు ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపట్టి.. 'బావి'తరాలకు అందించేందుకు నడుం బిగించింది. ఇందులోభాగంగానే బల్దియా, హెచ్ఎండీఏ ప్రత్యేక చొరవతో బన్సీలాల్‌పేట మెట్ల బావి మళ్లీ జీవం పోసుకుంది.

నాటి వైభవాన్ని కళ్లకు కట్టేలా పునరుద్ధరించిన మెట్ల బావిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. సహిత స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ బావిని జీహెచ్ఎంసీ పునరుద్ధరించింది. పురాతన బావికి మరమ్మతులు చేసి ఆధునీకరించారు. దీంతో మెట్ల బావి కొత్త అందాలు సంతరించుకుంది.

2021లో పునరుద్ధరణ పనులు ప్రారంభం..

చెత్తాచెదారంతో పూడుకుపోయిన ఈ బావి పునరుద్ధరణ పనులను 2021 ఆగస్టు 15న ప్రారంభించారు. సుమారు 500 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను తొలగించారు. కండ్లు చెదిరేలా పర్యాటక హంగులు కల్పించారు. విద్యుద్దీపాలు అలంకరించి.. ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా అంపీ థియేటర్, పూడికతీత తొలగింపు సందర్భంగా లభ్యమైన వివిధ రకాల పరికరాల ప్రదర్శన కోసం గ్యాలరీ, చక్కటి పచ్చదనంతో కూడిన గార్డెన్‌ను ఏర్పాటు చేశారు.

అసఫ్-జాహీ కాలంలో నిర్మాణం

సికింద్రాబాద్ ప్రజల తాగునీటి కోసం బన్సీలాల్‌పేటలోని మెట్ల బావిని అసఫ్-జాహీ వంశస్తులు ఆరు అంతస్తుల లోతు, మెట్లు, స్తంభాలతో అద్భుతంగా నిర్మాణం చేశారు. ఊటనీరుతో నిండి మోట ద్వారా నీటిని పైకి లాగడానికి ఏర్పాట్లు కూడా ఉండేవి. ఆంగ్లేయుల కాలంలో సికింద్రాబాద్ పాలనాధికారి, రెసిడెంట్ అధ్యక్షుడు టీహెచ్ కీస్ ఈ బావిని 1933లో పునరుద్ధరించారు. అందుకు సేట్ బన్సీలాల్ అనే వ్యాపారి ఆర్థిక సహకారం అందించారని, అనంతరమే ఆ ప్రాంతానికి బన్సీలాల్‌పేట్ అని నిలిచిపోయింది.

నిజాం రాజులు తాగునీటి కోసం కట్టించిన బన్సీలాల్‌పేట మెట్ల బావి రాష్ట్ర ప్రభుత్వం, రెయిన్ వాటర్ ప్రాజెక్ట్ చొరవతో పునర్జీవం పోసుకున్నది. ఈ బావి సామర్థ్యం 22లక్షల లీటర్లు. నీళ్లు ఎంత కిందికి వెళ్లినా.. మెట్ల ద్వారా కిందకు దిగి.. కుండ లేదా బిందెతో మంచి నీళ్లు తోడుకోవచ్చు. అయితే కాలక్రమేణా చెత్తా చెదారం నిండిపోయింది. ఈ బావి పునరుద్ధరణ పనులను 2021 ఆగస్టులో ప్రారంభించారు. దాదాపు 5 వందల మెట్రిక్ టన్నుల మట్టి, చెత్తను తొలగించారు. మట్టి తీస్తున్న కొద్దీ పురాతన వస్తువులు బయట పడ్డాయి. ఉపరితలం నుంచి 50 ఫీట్ల లోతు వరకు ఉన్న బావి లోపలి నుంచే ఓ నిరంతర నీటి ఊట ఉంది. ఇది 55 ఫీట్ల కింద నుంచే వస్తున్నట్టు గుర్తించారు. ప్రతి రోజు తెల్లారేసరికల్లా కనీసం 6 ఫీట్ల నీరు ఆ బావిలో చేరుతోందని రెయిన్ వాటర్ ప్రాజెక్టు ఫౌండర్ కల్పన రమేశ్ చెప్పారు. ప్రస్తుతం 53 అడుగుల మేర ఊట నీరుతో మెట్లబావి కళకళలాడుతున్నది. బావి చుట్టు పక్కల ప్రాంతాలలో బోర్లన్నీ భూగర్భ జలాలతో నిండుగా ఉన్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వాలంటీర్ల సేవలతో మానవత్వం వికసిస్తుంది

(05 డిసెంబర్ "అంతర్జాతీయ వాలంటీర్ల దినం" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల స్వచ్ఛంద సంస్థలు, స్వచ్ఛంద సేవకులు తమ ఉత్తమ నైపుణ్యాలను, అపార విజ్ఞానాన్ని, అపూర్వ అనుభవాలను, అమూల్య సమయాన్ని వెచ్చించి మానవ జీవన సరళికి, సమగ్ర సమాజాభివృద్ధికి ఎంతగానో తపన పడుతున్నారు. విశ్వవ్యాప్తంగా విస్తరించి ఉన్న స్వచ్ఛంద కార్యకర్తల నిస్వార్థ సేవలను గుర్తించిన ఐరాస 1985లో తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 05 డిసెంబర్‌న "అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినం" పాటించనట ఆనవాయితీగా మారింది. ప్రపంచాభివృద్ధి లక్ష్యాల సాధనకు వాలంటీర్ల పాత్రను గమనించి వారి కృషిని ప్రోత్సహించడం, శాంతి స్థాపనలో వారి చేయూతను అందుకోవడానికి, స్వచ్ఛంద కార్యకర్తలను కృతజ్ఞతా భావంతో సత్కరించుకోవడానికి ఈ వేదికను వినియోగిస్తారు. ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న పలు విపత్తులు, సంక్షోభాలు, సవాళ్ల సమయంలో వాలంటీర్ల సేవలు అనన్యసామాన్యమే కాదు అభినందనీయం కూడా. కరోనా విపత్తు కల్లోల సమయాన వైద్య సిబ్బంది, ప్రభుత్వ యంత్రాంగం, పారిశుధ్య సిబ్బంది, పోలీస్ యంత్రాంగం ప్రాణాలకు తెగించి విశ్వ మానవాళికి సేవలు అందించారు. అంతర్జాతీయ వాలంటీర్ల దినం-2022 నినాదంగా "స్వంచ్ఛంద సేవల విస్తరణకు సంఘీభావం (సాలిడారిటీ త్రు వాలంటీరింగ్)" అనే అంశాన్ని తీసుకున్నారు.

ప్రపంచవ్యాప్తంగా 109 మిలియన్ల వాలంటీర్లు అనునిత్యం సేవలు అందిస్తూనే ఉన్నారు. ఐరాస వాలంటీర్లలో 51 శాతం మహిళలు, 29 శాతం యువత ఉన్నారు. సంక్షోభ సమయాలు, ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర వేళల్లో అందరి కన్న ముందు వాలంటీర్లు చేరి, తమ జీవితాలను పణంగా పెట్టి మానవీయతను ప్రదర్శించుట ప్రశంసనీయం. అంతర్జాతీయ రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్బులు, రోటరీ క్లబ్బులు, పలు స్వచ్ఛంద సంస్థలు వెలకట్టలేని సేవలను అందిస్తున్నారు. పేదరికం వేళ్లూనిన భారత్ లాంటి దేశంలో ప్రభుత్వాల సహాయం అన్ని వర్గాల ప్రజలకు అర్హతను బట్టి అందడం లేదు. ఈ విషమ సమయాల్లో వాలంటీర్ల కృషి వాంఛనీయం, అత్యవసరమని నమ్మాలి. యువతలో నిస్వార్థ సేవాభావాన్ని జాగృతం చేయడానికి యన్‌సిసి, యన్‌యస్‌యస్ లాంటి విభాగాలు కృషి చేస్తున్నాయి. అంతర్జాతీయ వీలంటీర్ల దినం వేదికగా కార్యకర్తలను సన్మానించడం, వారి సేవలను గుర్తించడం, యంజీఓలతో కలిసి సేవలు చేయడం, వాలంటీర్ వ్యవస్థలకు చేయూత ఇవ్వడం చేయాలి. ఈ వేదికగా ర్యాలీలు, ప్రదర్శనలు, పరెడ్లు, రక్తదాన శిబిరాలు, సదస్సులు, నిధుల సేకరణ, కార్యశాలలు, విద్యా సంస్థల్లో యువతతో సేవా కార్యక్రమాలను నిర్వహించడం, యంజీఓలను కొనియాడడం లాంటి కార్యక్రమాలు చేయాలి.

ఇతరులకు సేవ చేస్తూ మన మానవీతను ప్రదర్శిద్దాం. స్వచ్ఛంద సేవకులకు మాత్రమే సమయం దొరుకుతుంది. మన జత చేతుల్లో ఒకటి మన కోసం, మరోటి సమాజం కోసం అని నమ్మాలి. మన నిత్యజీవితంలో ఇతరులకు ఎంత సమయం వెచ్చిస్తున్నామనే విషయాన్ని గుర్తించాలి. సర్వప్రాణి సేవలో దైవత్వాన్ని దర్శిద్దాం. నవ్వుతూ ఉందాం, నవ్వులను పంచుదాం అనే నినాదాన్ని జీవన సూత్రంగా తీసుకుందాం. వాలంటీర్ల సేవలకు ఖరీదు కట్టలేం, అవి అమూల్యమైనవి. ప్రతి చిన్న చేయూత ప్రపంచ శాంతికి తోడవుతుంది. మాట్లాడే పెదవుల కన్న చేయూతనిచ్చే చేతులే మిన్నయని మరువరాదు. మన జీవితాలు మన కోసమే కాదు, మన సమాజం కోసం కూడా అని నమ్మాలి. విద్యార్థుల్లో స్వచ్ఛంద సేవల పట్ల అవగాహన పెంచుదాం. అత్యవసర సమయంలో గుక్కెడు నీళ్లు కూడా ప్రాణాలను నిలుపుతాయి. బిందువు, బిందువు కలిస్తేనే సముద్రం అవుతుంది. చిన్న చిన్ని సేవలే పెద్ద మార్పులకు పుణాది అని తెలుసుకోవాలి. మన టైమ్, టాలెంట్, ట్రెజర్లను కొంత సమాజ హితానికి వెచ్చిద్దాం. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 సాధనకు స్వచ్ఛంద సేవకులుగా మారి సుందర ప్రపంచాన్ని నిర్మాణంలో మనదైన పాత్రను నిర్వహిద్దాం. స్వార్థమే తెలియని రేపటి శాంతియుత సమాజాన్ని స్థాపిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..



తిరుపతి, డిసెంబర్ 5: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. రెండ్రోజుల పర్యటనలో భాగంగా తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకున్నారు. ముందుగా భూవరాహ స్వామివారిని దర్శించుకున్నారు. తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ శ్రీవారి పుష్కరిణిలో నీటిని ప్రోక్షణం చేసుకున్నారు. అనంతరం శ్రీ భూవరహస్వామి వారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి శ్రీవారి ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఈవో ఏ.వి.ధర్మారెడ్డి సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్త్రికఫాల్ స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరించిన అనంతరం రాష్ట్రపతి శ్రీవారిని దర్శించుకున్నారు. పెద్దజీయంగార్ స్వామి, చిన్నజీయంగార్ స్వామి ఉన్నారు.

ఈ సందర్భంగా శ్రీవారి ప్రధాన అర్చకుల్లో ఒకరైన వేణుగోపాల్ దీక్షితులు శ్రీవారి ఆలయ ప్రాశస్త్యాన్ని, సన్నిధిలోని ఇతర ఆలయాల గురించి వివరించారు. అనంతరం రంగనాయకుల మండపంలో రాష్ట్రపతికి వేదాశీర్వచనం చేశారు. ఛైర్మన్, ఈవో కలిసి శ్రీవారి శేష వస్త్రాన్ని, తీర్థప్రసాదాలను, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర టూరిజం శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు నారాయణ స్వామి, సత్యనారాయణ, రాష్ట్ర మంత్రి రోజా, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్, జిల్లా కలెక్టర్ వెంకట రమణా రెడ్డి, అదనపు డీజీ రవిశంకర్ అయ్యర్, డీఐజీ రవిప్రకాష్, సీవీ ఎస్వో నరసింహా కిషోర్, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు

అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి వికేంద్రీకరణ మార్గం : మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

అమరావతి: డిసెంబర్ 5: రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి జరగాలంటే అది వికేంద్రీకరణ ద్వారానే సాధ్యమని ఏపీ ప్రజలు గుర్తించినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఏపీలో మూడు రాజధానులకు మద్దతుగా కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలనే.. డిమాండ్‌తో సోమవారం స్థానిక ఎన్‌టీటీసీ కళాశాల మైదానంలో సీమ జేఏసీ ఆధ్వర్యంలో రాయలసీమ గర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్థిక, కార్మిక, దేవదాయ శాఖల మంత్రులతోపాటు , ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, మేధావి వర్గాలు, విద్యార్థి, కార్మిక సంఘాల ప్రతినిధులు గర్జనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గర్జన సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. 1953లో కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు కర్నూలును తొలి రాజధానిగా మార్చారని మంత్రి గుర్తు చేశారు. అనంతరం 1956లో రాజధాని హైదరాబాద్‌కు మార్చబడింది. ఇది పూర్తిగా ఈ ప్రాంత ప్రజల త్యాగంగా ఆయన కొనియాడారు. 1956 నుంచి నేటి వరకు రాయలసీమ ప్రాంతం ఏ రూపంలోనూ అభివృద్ధి చెందలేదని ఆవేదన చెందారు. అన్ని రంగాల్లో చాలా వెనుకబడి ఉందన్నారు. రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చిన ముఖ్యమంత్రిలు, కేంద్ర మంత్రులు గానీ, మంత్రులెవరూ దాని అభివృద్ధి గురించి ఆలోచించలేదన్నారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని అనుసరించి వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలును న్యాయశాఖ రాజధానిగా ప్రకటించారని తెలిపారు.

శివ రామకృష్ణ కమిటీ, శ్రీ కృష్ణ కమిటీ, జెంటిల్మన్ అగ్రిమెంట్, లాంటి మేధావులు చెప్పిన సూచనల మేరకు సీఎం జగన్ సమకాలిన అభివృద్ధి కోసం పరిపాలన వికేంద్రీకరణ జరగాలన్నదే ధృడ సంకల్పంగా పేర్కొన్నారు. అదే విధంగా భవిష్యత్తులో ఏ ప్రాంతానికి కూడా అన్యాయం జరగకుండా అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సీఎం అమరావతిని శాసనసభగా, విశాఖపట్నం ఆర్థికంగా, కర్నూలు నుంచి న్యాయ రాజధానిగా మూడు రాజధానులు ప్రకటించారు. అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలంటే అధికార వికేంద్రీకరణ ఒక్కటే మార్గమని వైసీపీ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోందన్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు నాయుడుపై బుగ్గన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన హయాంలో కుప్పాన్ని రెవెన్యూ డివిజన్ చేయడంలో నాయుడు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కుప్పం రెవెన్యూ డివిజన్ గా చేశారు. ఇంకా చాలా అభివృద్ధి పనులు కూడా జరుగుతున్నాయి. ముఖ్యంగా హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు, గాలేరు నగరి పనులకు నిధుల కేటాయింపు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలోనే సీమ ప్రాంత అభివృద్ధి న్యాయ రాజధానితోనే సాధ్యమని గుర్తించడం జరిగింది అన్నారు.

మూడు రాజధానుల చట్టం దిశగా... పక్కాప్లాన్‌తో వైసిపి

అమరావతి డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీలో మూడు రాజధానులు అంశం మరోమారు గట్టిగా రగులుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో దీనిని ముందు పెట్టి గరిష్టంగా రాజకీయ ప్రయోజనాలు పొందాలని వైసీపీ చూస్తోంది. ఏపీలో ఈ రోజుకు చూస్తే అమరావతి రాజధానిగా ఉంది. ఎందుకంటే హై కోర్టు తుది తీర్పులో ఆ విషయాన్నే పేర్కొంది కాబట్టి. పైగా గతంలో వైసీపీ ప్రభుత్వం చేసిన మూడు రాజధానుల చట్టాన్ని ఉపసంహరించుకున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని ఏది అంటే అమరావతి అనే చెప్పాలి. మరో వైపు చూస్తే వైసీపీ సర్కార్ కి అమరావతి రాజధాని అన్న దాని కంటే మూడు మీదనే మోజు ఉంది. పైగా అది తమకు రాజకీయంగా కలసివస్తుందని అంచనా వేసుకుంటోంది. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసిన ఏపీ సర్కార్ కి అక్కడ కొన్ని కీలకమైన అంశాలలో స్టే లభించింది. అందులో చూసుకుంటే అమరావతి రాజధానిని నిర్జీత్త గడువులోగా పూర్తి చేయకుండా స్టే ఆర్డర్ వచ్చింది. దాంతో ప్రస్తుతానికి అమరావతి విషయంలో కొంత ఉపశమనం కలిగింది. దాంతో వైసీపీ ఇదే ఊపులో మూడు రాజధానుల చట్టాన్ని చేయడానికి ఉత్సాహపడుతోంది. తాము ఉపసంహరించుకున్న చట్టం మీద హై కోర్టు ఎలా తీర్పు ఇస్తుంది అని సుప్రీం లో రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. అయితే దీని మీద జనవరి 31న హై కోర్టు విచారణ ఉంది. పూర్తి స్థాయిలో అమరావతి రాజధాని మీద తాము విచారణ చేస్తామని అన్ని వైపుల నుంచి వాదనలు వింటామని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది దాని అర్థం ఏంటి అన్నది ఎవరికి వారు భాష్యాలు చెప్పుకుంటున్నా ప్రభుత్వం మాత్రం మూడు రాజధానుల విషయంలో జోరు చేస్తోంది. సుప్రీం కోర్టులో అమరావతి పిటిషన్ విచారణ దశలో ఉండగా మూడు రాజధానుల చట్టం చేయడం సాధ్యమేనా చేస్తే అది న్యాయ పరీక్షకు ఎంతవరకు నిలబడుతుంది అన్న ప్రశ్నలు ఉండనే ఉన్నాయి. పైగా సుప్రీం కోర్టు ఇపుడు హై కోర్టు తీర్పు మీద అమరావతి రాజధాని చట్టబద్ధత మీద విచారణకు సిద్ధపడుతున్న క్రమంలో మూడు రాజధానులు అంటే దాని మీద కూడా విచారణ జరుపుతారా అన్నది కూడా మరో సందేహంగా ఉంది. అయితే న్యాయపరమైన చిక్కులు లేకుండానే మూడు రాజధానుల చట్టం చేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత సజ్జల రామక్రిష్ణారెడ్డి చెబుతున్నారు. అమరావతి ఏకైక రాజధాని అని హై కోర్టు ఇచ్చిన తీర్పు పై సుప్రీం విచారణ చేస్తూండగా మూడు అంటే అది న్యాయపరంగా కొత్త చిక్కులనే తెస్తుంది అని అంటున్నారు. అయితే ఇక్కడ పలు కీలక విషయాలను వైసీపీ దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగవచ్చు అని అంటున్నారు. మొదటిది ఏంటి అంటే తాము అనుకున్నట్లుగా మూడు రాజధానుల పేరిట చట్టం చేయడం. ఈ చట్టాన్ని ఎటూ అమరావతి రైతులు సుప్రీం కోర్టులో సవాల్ చేస్తారు. ఇప్పటిదాకా లేని చట్టం మీద హై కోర్టు తీర్పు ఇచ్చింది అని ప్రభుత్వం అప్పీల్ కి వెళ్ళింది. ఇపుడు ఉన్న చట్టం మీద సుప్రీం ఏమంటుందో కూడా తెలుసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తే కనుక ఆ విధంగా చట్టం చేస్తుంది. అది న్యాయ స్థానంలో వీగిపోయినా లేక కొట్టేసినా తాము మూడు రాజధానులకే కట్టుబడి చట్టం కూడా చేశామని అయితే న్యాయపరమైన ఇబ్బందుల వల్ల అది సాకారం కాలేదని జనాల్లో చెప్పి మూడుకు తాము ఎప్పటికీ కట్టుబడి ఉన్నట్లుగా చెప్పుకుని తన సెంటిమెంట్ రాజకీయాన్ని పండించుకోవచ్చు. ఒక వేళ అది కాదు కోర్టు చిక్కులు ఎందుకు అనుకుంటే కనుక రాజధానులు అన్న ప్రస్తావన లేకుండా విశాఖ కర్నూల్ లలో తాము చేయబోయే దాన్ని చెబుతూ ఆ విధంగా చట్టం చేయడం అన్న మాట. దీని వల్ల ఇప్పటికే రాజధాని అన్న అంశం ఎటూ జనాల్లోకి వెళ్ళిపోయింది కాబట్టి ప్రత్యేకించి రాజధానులు అని చట్టం చేసి చిక్కులలో పడే ప్రమాదం నుంచి తప్పించుకోవడం అన్న మాట. ఇక వీటికి మించి మూడవ ఆలోచన కూడా ప్రభుత్వం చేయవచ్చు అని అంటున్నారు. అదెలా అంటే విశాఖలో పాలనను నిర్వహిస్తామని చెబుతూ హై కోర్టు విషయం మీద కర్నూల్ కి హమీ ఇస్తూనే ఒక అసెంబ్లీ సెషన్ ని రాయలసీమలో నిర్వహించడం ద్వారా దానికి కూడా రాజధాని గుర్తింపు ఇవ్వడం అన్న మాట. ఇలాంటివి దేశంలో చాలా చోట్ల జరుగుతున్నాయి కాబట్టి ఇబ్బంది లేకపోవచ్చు అంటున్నారు. ఏది ఏమైనా ఈ దశలో వైసీపీ జోరు చేస్తోంది అంటే అది కచ్చితంగా 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే అని అంటున్నారు. అమరావతికి నై అంటూ మూడు రాజధానులు కూడా అమలు చేయకపోతే వైసీపీ రెండిందాలా చెడుతుంది అన్న భయం ఉంది అంటున్నారు. అదే టైం లో విపక్షం కూడా ఇదే అంశం మీద జనంలోకి వెళ్ళి వైసీపీని బదనాం చేసే వీలుంది. అందుకే మూడు రాజధానుల విషయంలో తగ్గేదిలే అంటూ వైసీపీ ఇపుడు దూకుడు చేస్తోంది అని అంటున్నారు. దీని ద్వారా విపక్షాన్ని కూడా ఉప ప్రాంతీయ సెంటిమెంట్ తో కార్నర్ చేయాలన్నదే అజెండాగా ఉంది అని అంటున్నారు.

భారతీయ ఐటీ నిపుణులకు కెనడా ఉరట



న్యూ డిల్లీ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఓవైపు అమెరికాలో ఉద్యోగాల కత్తిరింపుతో కానకష్టంగా మారుతున్న భారతీయ ఐటీ నిపుణులకు కెనడా రా రమ్మంటోంది. కెనడాలో పనిచేస్తున్న భారతీయ ఐటీ నిపుణులకు ఆ దేశం శుభవార్త చెప్పింది. 'ఓపెన్ వర్క్ పర్మిట్' కింద అక్కడ పనిచేస్తున్న భారతీయుల కుటుంబ సభ్యులు కూడా ఇకపై తాత్కాలిక వర్క్ పర్మిట్లతో ఉద్యోగం చేసుకోవడానికి అనుమతిని చ్చింది. ఈ వెసులుబాటు వల్ల 2 లక్షల మందికి పైగా విదేశీ ఉద్యోగులకు లబ్ధి కలుగుతుంది. గతంలో ఓపెన్ వర్క్ పర్మిట్ ఉన్న ఉద్యోగి హైస్కిల్డ్ ఉద్యోగం చేస్తేనే జీవిత భాగస్వామికి వర్క్ పర్మిషన్ ఇచ్చేవారు. ఈ నిర్ణయం వల్ల కెనడియన్ వర్క్ పర్మిట్ పొందడం చాలా సులభం కానుంది. ముఖ్యంగా వివాహిత జంటలు కుటుంబాలకు. జనవరి 2023 నుండి ఇమ్మిగేషన్ రెఫ్యూజీస్ మరియు సిటిజెన్షిప్ కెనడా (ఎఫ్ఐఅ) వర్క్ పర్మిట్ హోల్డర్ల జీవిత భాగస్వాములు భాగస్వాములు కెనడాలో ఉద్యోగానికి అర్హులు అవుతారని ప్రకటించింది. కెనడాలో కార్మికుల కొరత కారణంగా కెనడియన్ ప్రభుత్వం నుండి ఈ ప్రకటన వచ్చింది. ఇప్పటికే కెనడాలో ఉన్న చెల్లుబాటు అయ్యే వర్క్ పర్మిట్ ఉన్న వ్యక్తుల కుటుంబ సభ్యులు జీవిత భాగస్వాములకు కెనడా వర్క్ పర్మిట్లను విస్తరించడం ప్రారంభిస్తుంది. అయితే ఇది 2 సంవత్సరాలకు మాత్రమే తాత్కాలిక చర్యగా ఉంటుంది.

ఈ పొడిగింపు ద్వారా ఇతర దేశాల ప్రజలను అనుమతించడం ద్వారా దేశంలో పని చేయడానికి అనుమతులు ఇవ్వడం వల్ల ప్రస్తుత కార్మికుల కొరతను మెరుగుపరచడానికి కృషి చేయాలని ఆ దేశం భావిస్తోంది. ప్రస్తుతానికి భాగస్వామి అధిక నైపుణ్యం కలిగిన వృత్తిలో పని చేస్తున్నట్లయితే మాత్రమే జీవిత భాగస్వాములు వర్క్ పర్మిట్కు అర్హులు. నివేదికల ప్రకారం ఓపెన్ వర్క్ పర్మిట్లు అమల్లోకి వచ్చిన తర్వాత దాదాపు 200000 మంది విదేశీ కార్మికులు కెనడాలో పని చేయడం ప్రారంభిస్తారని అంచనా. కెనడా ప్రభుత్వం ఈ ప్రణాళికను మూడు దశల్లో అమలు చేస్తుంది. ఈ సంవత్సరంలోనే కెనడా జనవరి -అక్టోబర్ 2022 మధ్య 645000 వర్క్ పర్మిట్లను జారీ చేసింది. 2021తో పోలిస్తే వర్క్ పర్మిట్ల సంఖ్య నాలుగు రెట్లు పెరిగింది. ఆగస్టు 2022లో నమోదు చేయబడిన డేటా ప్రకారం.. మొత్తం 9 58500 ఉద్యోగ ఖాళీలు అందుబాటులో ఉన్నాయి. కెనడాలో దాదాపు పది లక్షల మంది నిరుద్యోగులుగా ఉన్నారు.

భారతదేశపు మొట్టమొదటి గోల్డ్ ఏటీఎం హైదరాబాద్ లోప్రారంభం

హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారతదేశపు మొట్టమొదటి గోల్డ్ ఏటీఎం హైదరాబాద్లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఇప్పుడు వినియోగదారులు తమ డెబిట్ క్రెడిట్ కార్డులను ఉపయోగించి ఏటీఎం నుండి స్వచ్ఛమైన బంగారు నాణేలను కొనుగోలు చేయవచ్చు. హైదరాబాద్లోని బేగంపేటలోని రఘుపతి ఛాంబర్స్లో తొలి గోల్డ్ ఏటీఎంను ప్రారంభించినట్లు సమాచారం. బంగారు ఏటీఎం కేంద్రాన్ని తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. వినియోగదారులు 0.5 గ్రాముల నుండి 100 గ్రాముల వరకు బంగారు నాణేలను కొనుగోలు చేయవచ్చు. వినియోగదారులు వారి స్వచ్ఛత బరువును తెలిపే ధృవీకరణ పత్రాన్ని కూడా పొందుతారు.

గోల్డ్ ఏటీఎంలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్లోని గుల్జార్హౌస్ సికింద్రాబాద్ అబిడ్స్తో పాటు పెద్దపల్లి కరీంనగర్ వరంగల్లో గోల్డ్ ఏటీఎంలను అధికారులు ఏర్పాటు చేయనున్నారు. డెబిట్ క్రెడిట్ కార్డులతో 0.5 12 51050100 గ్రాముల 24 క్యారెట్ల బంగారు నాణేలు డ్రా చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. కాగా బంగారం ధరలు ఎప్పటికప్పుడు ఏటీఎం స్క్రీన్ పై కనిపిస్తాయి. మరోవైపు ఈ ఏటీంలను నగరంలోని పలు ప్రాంతాలతోపాటు వరంగల్ కరీంనగర్ పెద్దపల్లి జిల్లాల్లో కూడా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గృహిణీలకు తాము దాచుకున్న డబ్బులతో నిర్మొహమాటంగా ఏటీఎం వద్దకు వచ్చి బంగారాన్ని తీసుకోవచ్చని నిర్వాహకులు వివరించారు.

ఆటో బోల్తాపడి నలుగురు అయ్యప్ప భక్తులు మృతి

అమరావతి: డిసెంబర్ 5: ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందారు. సోమవారం ఉదయం జిల్లాలోని వేమూరు మండలం జంపని వద్ద ఆటో బోల్తాపడింది. దీంతో నలుగురు అయ్యప్ప భక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో 15 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మృతులు కృష్ణా జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆసరా పెన్షన్ కోసం.. పెన్షన్ దారుల అవస్థలు..

హైదరాబాద్, డిసెంబర్ 5: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగులకు అందిస్తున్న ఆసరా పెన్షన్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు ఇస్తారో తెలియక పెన్షన్ దారులు రోజూ పోస్టాఫీస్ వద్ద పడిగాల్పులు కాస్తున్నారు. గతంలోనే పెన్షన్ అమౌంట్ సంబంధిత పెన్షన్ దారుని బ్యాంక్ అకౌంట్ లో డిపాజిట్ చేయడానికి సంబంధిత పెన్షన్ దారుల నుండి బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ తీసుకున్నారు. అయితే అది ఇప్పటి వరకు ఆచరణకు నోచుకోలేదు. మారుమూల గ్రామాల్లో కూడా పెన్షన్ బ్యాంక్ అకౌంట్ లో జమ చేస్తున్నప్పటికీ.. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో మాత్రం పెన్షన్ కోసం రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోంది.

పెన్షన్ తీసుకోవడానికి గంటల తరబడి క్యూలో నిల్చడానికి ఓపిక లేక వృద్ధులు, వికలాంగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో కూడా ఈ విషయాన్ని అనేకమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల్లో ఎలాంటి చలనం లేదు. ఇప్పటికైనా పెన్షన్ దారుల అకౌంట్ లో డబ్బులు డిపాజిట్ చేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని, లేదంటే పెన్షన్ దారులతో నిరసన కార్యక్రమం చేపడతామని లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ భిక్షపతి యాదవ్ హెచ్చరించారు.

అతుల్ భట్, సీఎండీ, ఆర్ఐఎన్ఎల్, వైజాగ్ మారథాన్‌కు పూర్వగామిగా వైజాగ్ స్టీల్ రన్-5కె ప్రోమో రన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: డిసెంబరు 18న జరగనున్న "వైజాగ్ మారథాన్" రన్‌కు పూర్వగామిగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని ఆర్ఐఎన్ఎల్ కల్నల్ సీకే నాయుడు స్టీలు స్టేడియంలో ఈరోజు వైజాగ్ స్టీల్ రన్, 5కి.మీ ప్రోమో రన్‌ను అతుల్ భట్, సీఎండీ, ఆర్ఐఎన్ఎల్ ఇతర ప్రముఖులు ఆర్కే బీచ్‌లో జెండా ఊపి ప్రారంభించారు. డీకే మహంతి, డైరెక్టర్ (కమర్షియల్), డాక్టర్ కేహెచ్ ప్రకాష్, జీఎం (మెడికల్ ఉ హెల్త్ సర్వీసెస్) ఉ హెచ్ఓడీ (మెడికల్ ఉ స్పోర్ట్స్), ఎంఎస్ కుమార్, ప్రఖ్యాత క్రికెటర్ మాజీ జీఎం (స్పోర్ట్స్), ఆర్ఐఎన్ఎల్, బాలకృష్ణ రాయ్, ప్రెసిడెంట్, వైజాగ్ స్టీల్ 5కె ప్రోమో రన్ ఫ్లాగ్ ఆఫ్‌లో వైజాగ్ రన్నర్ సొసైటీ కూడా పాల్గొంది. రన్‌ను ప్రోత్సహించడంలో నిర్వాహకుల ప్రయత్నాలను అభినందిస్తూ, ఆర్ఐఎన్ఎల్ సీఎండీ, అతుల్ భట్, ఆర్ఐఎన్ఎల్ సమిష్టిని ఈ రకమైన శారీరక శ్రమలో పాల్గొనాలని కోరారు. ఇది వారిని ఆరోగ్యంగా ఉంచుతుందని, ఫిటర్ ఆర్ఐఎన్ఎల్ సంపన్నమైన ఆర్ఐఎన్ఎల్ అవుతుందని పేర్కొన్నారు. వైజాగ్ నగరం దాని అందం, పరిశుభ్రత, పర్యావరణం స్నేహపూర్వక వ్యక్తులతో ఆశీర్వదించబడిందని, దీనిని ఏదైనా ప్రముఖ అంతర్జాతీయ పర్యాటక ప్రదేశంతో పోల్చవచ్చని వ్యాఖ్యానించారు.

ఈ రకమైన మారథాన్ దాని ఇమేజ్‌ను మరింత ప్రోత్సహించడంలో సహాయపడుతుందని భట్ తెలిపారు. అతుల్ భట్, ఆర్ఐఎన్ఎల్, సీఎండీ, డీకే మహంతి, డైరెక్టర్ (కమర్షియల్), డాక్టర్ ప్రకాష్, ఎంఎస్ కుమార్, బాలకృష్ణ రాయ్ కూడా రన్‌లో పాల్గొన్నారు, వీరితో పాటు 500 మందికి పైగా ఉద్యోగులు, అధికారులు, వివిధ అథ్లెటిక్‌లకు చెందిన క్రీడాకారులు ఉన్నారు. వైజాగ్ స్టీల్ 5 కె ప్రోమో రన్‌లో పలు సంఘాలు, పిల్లలు చురుకుగా పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో మిల్లర్ల ప్రమేయం తొలగింపు : సీఎం జగన్

అమరావతి: డిసెంబర్ 5: ధాన్యం సేకరణలో తొలిసారి మిల్లర్ల ప్రమేయాన్ని తొలగించామని, కొత్త విధానం ఎలా అమలవుతోందో అధికారులు గమనించాలని సీఎం జగన్ అన్నారు. ఖరీఫ్ ధాన్య

రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు.. స్వామివారి దర్శనానికి 4 గంటల సమయం..

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 5 : (నేటినిజం ప్రతినిధి): వేములవాడ: ప్రముఖ శైవక్షేత్రం వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో రాజన్న ఆలయానికి తరలివచ్చారు. శ్రీరాజరాజేశ్వరస్వామి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంలోని క్యూలైన్లు నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఇక కరోనా సమయంలో మూతపడిన ధర్మగుండం ఆదివారం (నిన్న) పున:ప్రారంభించారు. దీంతో ధర్మగుండంలో స్నానాలు ఆచరించి స్వామివారిని భక్తులు దర్శించుకుంటున్నారు.

ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో ఎకో టూరిజం పునఃప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 5: ములుగు జిల్లా పరిధిలో లక్నవరం, తాడ్వాయి, బొగత అటవీ ప్రాంతాల్లో ఎకో టూరిజం పునః ప్రారంభమైంది. కరోనా కారణంగా నిలిచిపోయిన పర్యావరణ పర్యాటకాన్ని మళ్లీ ప్రారంభించినట్లు అటవీ శాఖ ప్రకటించింది. తొలి దశలో తాడ్వాయి హట్స్‌తో పాటు, లక్నవరం, బ్లాక్ బెర్రీ ఐలాండ్స్ దగ్గర సైక్లింగ్, ట్రెక్కింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు జిల్లా అటవీ అధికారి కిష్టా గౌడ్ వెల్లడించారు. ఈ పర్యాటక ప్రాంతాలు అన్నీ ఏటూరు నాగారం అభయారణ్యం(వైల్డ్ లైఫ్ శాంక్చురీ) ములుగు జిల్లా పరిధిలోకి వస్తాయి.

తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల పర్యాటకులను ఆకర్షించే పర్యాటక ప్రాంతాల్లో లక్నవరంతో పాటు, బొగత జలపాతం ప్రాంతాలు ఉన్నాయి. వీటితో పాటు చుట్టుపక్కల అడవిలో అనేక దర్శనీయ ప్రాంతాలు ఉన్నాయి.

రాజధాని హైదరాబాద్ నుంచి సుమారు 250 కిలో మీటర్ల దూరం, ఐదున్నర గంటల ప్రయాణంతో ఇక్కడికి చేరుకోవచ్చు. రాత్రి బసకు లక్నవరం దగ్గర టూరిజం హోటళ్లతో పాటు, తాడ్వాయిలో అటవీశాఖ హట్స్ అందుబాటులో ఉన్నాయి. లక్నవరం, తాడ్వాయి, బొగత చుట్టు పక్కల ప్రాంతాలను కలిపి రెస్పాన్సిబుల్ ఎకో టూరిజం (బాధ్యతాయుతమైన పర్యావరణ పర్యాటకం) సర్క్యూట్ ను అటవీ శాఖ అభివృద్ధి చేస్తోంది. వీటిని సందర్శించాలనుకునే పర్యాటకుల కోసం తెలంగాణ అటవీ శాఖ ప్రత్యేక కార్యక్రమాలను లక్నవరం ఫెస్టివల్ పేరుతో గతంలో అమలు చేసింది. అయితే కరోనా కారణంగా రెండేళ్లకు పైగా ఈ కార్యక్రమాలు నిలిచిపోయాయి. తాజాగా ఇప్పుడు పునఃప్రారంభం జరిగింది.

ప్రస్తుతం లక్నవరంతో పాటు తాడ్వాయి హట్స్ దగ్గర రెండు నుంచి మూడు కిలోమీటర్ల పరిధిలో అటవీ అందాలను వీక్షించేందుకు వీలుగా ట్రెక్కింగ్, సైక్లింగ్ ప్రారంభమైంది. గంటకు రూ. 100 చెల్లించి సైక్లింగ్ అనుభూతిని ఇక్కడ పొందవచ్చు. దారిలో లక్నవరం అలుగు, తూములు, వాచ్ టవర్ నుంచి బర్డ్ వాచింగ్, అటవీ, సరస్సు అందాలను వీక్షించవచ్చు.

అటవీశాఖ ద్వారా గైడ్ కూడా అందుబాటులో ఉంటారు. తాడ్వాయి సమీపంలో ఉన్న బ్లాక్ బెర్రీ ఐలాండ్ (రివర్ ఐలాండ్), డోల్మెన్ సమాధులు (పురాతన రాకాసి గుహలు)ను కూడా సందర్శించవచ్చు. లక్నవరం సమీపంలో ఒక రాత్రి టెంట్ లో బసచేసేలా మొత్తం 24 గంటలు ప్యాకేజీ త్వరలో అందుబాటులోకి రానుంది.

తడ్వాయి హట్స్ నుంచి సఫారి వాహనంలో 20 కిలో మీటర్లు ఐలాపూర్ వరకు దట్టమైన అటవీ ప్రాంతంలో సంచరించే అవకాశముంది. అటవీశాఖ తరపున సఫారీ వాహనం అందుబాటులో ఉంటుంది. అన్ని అటవీ ప్రాంతాలను ప్లాస్టిక్ ఫ్రీ జోన్లుగా ప్రకటించామని, సందర్శకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు కోరారు. వివరాల కోసం లక్నవరం ? 8074827875, తాడ్వాయి 7382619363 నెంబర్ లలో సంప్రదించవచ్చు.

తెలంగాణ అటవీ ప్రాంతాల్లో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, వాటి సందర్శనకు వీలుగా తగిన కొత్త ఎకో టూరిజం పాలసీ రూపకల్పన జరుగుతోందని, ప్రభుత్వ అనుమతితో త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్ ఉ హెచ్ఓఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్ వెల్లడించారు.

శ్రీరంగం శ్రీరంగనాథస్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ

తిరుపతి, డిసెంబర్ 5: తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీరంగంలోని శ్రీ రంగనాథస్వామివారికి టీటీడీ అధికారులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్దకు చేరుకున్న టీటీడీ అధికారులకు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ మారిముత్తు, ప్రధానార్చకులు సుందరభట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

తమిళ కార్తీక ఏకాదశిని పురస్కరించుకుని 2006 నుంచి శ్రీరంగం ఆలయానికి టీటీడీ పట్టువస్త్రాలు సమర్పిస్తున్నది. ప్రాచీన శ్రీ వైష్ణవాలయాలతో ఆధ్యాత్మిక సంబంధాలను కొనసాగించేందుకు టీటీడీ పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. ఆణివార ఆస్థానం సందర్భంగా ప్రతి ఏడాది శ్రీరంగం నుంచి తిరుమల శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తుంటారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పార్‌పత్తేదార్ పీ ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చక్రతీర్థ ముక్కోటి

తిరుమలలో జరిగే అత్యంత ప్రముఖ ఉత్సవాలలో ఒకటైన చక్రతీర్థ ముక్కోటి ఘనంగా నిర్వహించారు. పౌరాణిక నేపథ్యంలో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వెలసివున్న శేషగిరులమీద దక్షిణభాగంలో మహా పవిత్రమైన చక్రతీర్థం ఉన్నది. చక్రతీర్థ ముక్కోటి నాడు ఉదయం అర్చకులు, పరిచారకులు మంగళవాయిద్యాలతో ఆలయం నుంచి ప్రదక్షిణంగా చక్రతీర్థానికి వెళ్లారు. చక్రతీర్థంలో వెలసివున్న శ్రీ చక్రత్తాళ్వారువారికి, శ్రీ నరసింహస్వామివారికి, శ్రీ ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం, పూజలు చేశారు. అనంతరం హారతి నివేదించి తిరిగి శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు.

ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై అమెరికా 'వార్నింగ్' బెల్.!

న్యూ డిల్లీ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రష్యా-ఉక్రెయిన్ మధ్య గత కొంతకాలంగా హోరాహోరీ యుద్ధం కొనసాగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి మొదలైన వార్ నిరాటకంగా కొనసాగుతూనే ఉండటం గమనార్హం. యుద్ధం ప్రారంభమైన సమయంలో రష్యన్ సేనల ధాటికి ఉక్రెయిన్ ఒకట్రెండు రోజుల్లో దారికి వస్తుందని అంతా భావించారు. .అయితే అందరి అంచనాలను ఉక్రెయిన్ తలకిందులు చేస్తూ రష్యాతో ఢీ అంటే ఢీ అంటోంది.రష్యా అధ్యక్షుడు పుతిన్.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఎవరికీ వారు తగ్గేదెలే అంటున్నారు. ఈక్రమంలోనే ఉక్రెయిన్-రష్యా మధ్య తొమ్మిది నెలలుగా యుద్ధం కొనసాగుతోంది. దీంతో ఇరు దేశాలకు చెందిన వేలాది మంది సైనికులు.. అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతుండటం శోచనీయంగా మారింది.ఇటీవల ఉక్రెయిన్ యుద్ధంలో తమ సైనికులు ఎంతమంది మరణించారో అధికారికంగా ప్రకటించింది. రష్యా దాడిలో ఉక్రెయిన్ చెందిన సుమారు 13వేల మంది మృతి చెందారని పేర్కొంది. అయితే ఉక్రెయిన్ పౌరులు భారీ సంఖ్యలో చనిపోయి ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. అలాగే రష్యా సైనికులు లక్ష నుంచి లక్షన్నర వరకు మృతి చెంది ఉండొచ్చని ఉక్రెయిన్ ప్రకటించింది.

అయితే ఐరోపా కమిషన్ మాత్రం ఇందుకు భిన్నంగా వివరాలను వెల్లడించింది. గత తొమ్మిది నెలలుగా యుద్ధం నిరాటంకంగా కొనసాగుతుండటంతో ఇరుదేశాల చెందిన సైనికులు లక్షల్లో మరణించడమో.. గాయపడటమో జరిగి ఉంటుందని పేర్కొన్నారు. ఉక్రెయిన్ లక్ష మంది సైనికులను కోల్పోగా.. 20వేల మంది పౌరులు మృతి చెంది ఉంటారని ఐరోపా కమిషన్ అంచనా వేసింది.ఇరుదేశాల మధ్య లక్షల్లో సైనికులు.. వేలాదిగా సామాన్య పౌరులు మృతి చెందాడటంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. మానవతవాదులు యుద్ధాన్ని ఇప్పటికైనా ముగించేలా ఐక్య రాజ్య సమితి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక ఈ యుద్ధాన్ని పరోక్షంగా ప్రోత్సహిస్తున్న అమెరికా యుద్ధంపై తాజాగా వార్నింగ్ బెల్స్ మోగించింది.ప్రస్తుత శీతాకాలం నేపథ్యంలో మంచు విపరీతంగా కురుస్తుండడంతో సైనికులు యుద్ధం చేస్తూనే తమ ప్రాణాలను కాపాడుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారంగా శీతాకాలంలో దాడుల ఉధృతి తగ్గిందని పేర్కొంది. అయితే ఉక్రెయిన్ మౌలిక వసతులపై రష్యా దాడులు చేసేందుకు ప్రయత్నిస్తుందని వెల్లడించింది.శీతాకాలం ముగిసిన తర్వాత రష్యా తన దాడులను మరింత పెంచే అవకాశం ఉందని అమెరికా అంచనా వేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధం ఇప్పట్లో ముగిసే అవకాశం లేదని అమెరికా భావిస్తోంది. ఏది ఏమైనా గత తొమ్మిది నెలలుగా యుద్ధం నిర్విరామంగా కొనసాగుతుండటంతో ఇరు దేశాలకు చెందిన వేలాది మంది సైనికులు ప్రాణాలను కోల్పోతున్నారు.

బడ్జెట్ సమావేశాల తర్వాత ఏపీ అసెంబ్లీ రద్దు అవుతుందా!?

అమరావతి డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్లో వచ్చే బడ్జెట్ సమావేశాల తర్వాత ఏపీ అసెంబ్లీ రద్దు అవుతుందా అంటే అవుననే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలు టీడీపీ జనసేన తదితరాలు ఏపీలో ముందస్తు ఎన్నికలు ఖాయమని పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ కోవలో వైసీపీ మంత్రులు సైతం చేరిపోయారు. ఎప్పుడైనా ఎన్నికలు రావచ్చని సీదిరి అప్పలరాజు వంటి మంత్రులు చెబుతుండటం ముందస్తు ఎన్నికలు వస్తాయనడానికి నిదర్శనమని చెబుతున్నారు. అధిష్టానం ఆదేశాలు లేకుండా మంత్రి సీదిరి అప్పలరాజు ఇలాంటి ప్రకటన చేయరని అంటున్నారు.ఇప్పటికే ఏపీ తీవ్ర ఆర్థిక అప్పుల్లో కూరుకుపోయిందని వార్తలు వస్తున్నాయి. ప్రతి నెలా పదో తేదీ వస్తే కానీ ఉద్యోగులకు పెన్షనర్లకు జీతాలు పడటం లేదని పలు పత్రికల్లో టీవీ చానెళ్లలో కథనాలు వచ్చాయి. ఇప్పటికే కేంద్రం నిర్దేశించిన పరిమితిని మించి రాష్ట్రం అప్పులు చేసిందని.. ఇక కొత్త అప్పులు చేయడానికి మార్గం కూడా లేదని చెబుతున్నారు. చివరకు ప్రభుత్వ కార్పొరేషన్లపైన కూడా రుణం తెచ్చుకుందని గుర్తు చేస్తున్నారు.ఈ వ్యవహారంపై ఇప్పటికే ప్రతిపక్షాలు ఆర్థిక నిపుణులు ప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. మరోవైపు ఏపీ ఎన్నికలకు ఇంకా దాదాపు ఏడాదిన్నర సమయం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఇంకా పూర్తి స్థాయిలో పెరగకముందే ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని వైసీపీ ప్రభుత్వం భావిస్తోందని సమాచారం.అలాగే టీడీపీ జనసేన మధ్య పొత్తు కుదిరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు పార్టీలు కలిస్తే వైసీపీ మళ్లీ అధికారంలోకి రావడం కష్టమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు జనసేన?బీజేపీ మధ్య పొత్తు నడుస్తోంది. తమ కూటమిలోకి టీడీపీని కూడా చేర్చుకుని ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చనివ్వకూడదనే ఉద్దేశంతో జనసేనాని పవన్ కల్యాణ్ ఉన్నారు. బీజేపీ మాత్రం ఈ ప్రతిపాదనకు అంగీకరించడం లేదు.ఈ నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు 2024 ఏప్రిల్/మేలో ఉండే అవకాశం ఉంది. ఈ లోపు ప్రతిపక్షాలన్నీ ఏకమైతే ప్రభుత్వ వ్యతిరేక ఓటంతా ఒకేచోట సమీకృతమవుతుంది. ఇది వైసీపీకి నష్టం చేసే ప్రమాదం ఉంది. ఇదే విషయాన్ని ప్రశాంత్ కిశోర్ సైతం వైఎన్ జగన్కు సూచించినట్టు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రతిపక్ష కూటమి కట్టకముందే ఆ కూటమి బలపడకముందే ప్రభుత్వ వ్యతిరేకత ఇంకా బాగా పెరగకముందే ముందస్తు ఎన్నికలకు వెళ్లడం మంచిదని ప్రశాంత్ కిశోర్ సూచించినట్టు చెబుతున్నారు. వైఎస్ జగన్ సైతం దీంతో డైలమాలో పడ్డారని.. ముందస్తు ఎన్నికల వైపు మొగ్గుచూపే వీలుందని అంటున్నారు.ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది మార్చి తర్వాత బడ్జెట్ పెట్టి అసెంబ్లీని రద్దు చేస్తారన్న ఊహాగానాలు బలంగా చెలరేగుతున్నాయి. ఏప్రిల్ కొత్త ఆర్థిక సంవత్సరం మొదలవుంది. దీంతో ఆ ఆర్థిక సంవత్సరంలో మళ్లీ కొత్త అప్పులకు కేంద్రం అనుమతి ఇస్తుంది. దీంతో కేంద్రం నిర్దేశించిన మేరకు అంటే సుమారు రూ.60 వేల కోట్లు అప్పులు తీసుకునే వీలుంటందని అంటున్నారు. ఆ మొత్తంతో మరిన్ని కొత్త పథకాలను ప్రకటించి ప్రజలకు పంచుతారని లేదా ఉన్న పథకాల పేరుతోనే ప్రజలకు పంచుతారని చెబుతున్నారు. ఆ తర్వాత ముందస్తు ఎన్నికలకు వెళ్లే చాన్సుందని ధంకా బజాయించి పేర్కొంటున్నారు.

నౌకాదళ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో భారత నావికాదళం నిర్వహించిన కార్యాచరణ ప్రదర్శనను తిలకించిన భారత రాష్ట్రపతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: నౌకాదళ దినోత్సవం సందర్భంగా ఈరోజు (డిసెంబర్ 4, 2022) విశాఖపట్నంలో భారత నావికాదళం నిర్వహించిన ప్రదర్శనను భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము వీక్షించారు.

రక్షణ మంత్రిత్వ శాఖ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలకు చెందిన వివిధ ప్రాజెక్టులను ఆమె ప్రారంభించారు, శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, నావికాదళ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 1971 యుద్ధంలో చారిత్రాత్మక విజయానికి దోహదపడిన భారత నౌకాదళ సాహస కృత్యాలను స్మరించుకోవడానికి ఈ రోజును నిర్వహించుకుంటున్నామని ఆమె చెప్పారు. ఇది చరిత్రలో సుస్థిర స్థానాన్ని పొంది, తరతరాలకూ స్ఫూర్తిదాయకంగా ఉన్న మన అమరవీరులను స్మరించుకునే , సత్కరించే రోజని, భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, అమృత్ కాల్ ద్వారా గొప్ప భవిష్యత్తు వైపుకు తీసుకెళ్లడానికి మనల్ని మనం పునరంకితం చేసుకోవాలని కూడా ఈ రోజు గుర్తుచేస్తుంది అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

మూడు వైపులా సముద్రం, నాల్గవ వైపు ఎత్తైన పర్వతాలతో మనది స్వాభావికంగా సముద్ర ప్రాముఖ్యత గల దేశం అని, భారతదేశ అభివృద్ధి, శ్రేయస్సులో మహాసముద్రాలు కీలక పాత్ర పోషించడం సహజమని, భారతదేశ జాతీయ సముద్ర ప్రయోజనాలకు భద్రత కల్పించే భారీ బాధ్యత భారత నౌకాదళానికి ఉందని రాష్ట్రపతి అన్నారు.

భారత నావికాదళం తన దీక్ష,పట్టుదలతో, నిబద్ధత, దృఢ నిశ్చయాలతో, సామర్థ్య అభివృద్ధిలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, చర్యలో ఫలిత దృష్టితో క్రియాశీలంగా ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ నౌకా దినోత్సవ ఇతివృత్తం - 'పోరాటస్ఫూర్తితో సదానిద్ధంగా, విశ్వసనీయ, సమ్మిళిత భావి సేన' ప్రకటన నుంచి కూడా ఇది స్పష్టమవుతుందని ఆమె అన్నారు. సర్వ సైన్యాధ్యక్షురాలిగా, భారత నావికాదళం సూతన , అభివృద్ధి చెందిన భారతదేశ దృక్కోణానికి అనుగుణంగా - శక్తి నుండి శక్తికి ఎదుగుతుందని తాను విశ్వసిస్తున్నాను అని రాష్ట్రపతి అన్నారు.

ఈరోజు ప్రారంభించిన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం రాష్ట్రపతి మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టులు భారతదేశ సమగ్ర, సమ్మిళిత అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని తనకు నమ్మకం ఉందని అన్నారు. భారతీయులందరూ గర్వంగా ముందుకు సాగి,నూతన, అభివృద్ధి చెందిన భారతావనిలోకి అడుగు పెట్టేందుకు అనుగుణంగా మనం అభివృద్ధి పథాన అంతరాలను పూడ్చుకోవాలని ఆమె అన్నారు.

మెట్లపై నుంచి జారిపడిన పుతిన్.. విరిగిన తుంటి ఎముక!

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోగ్యంపై అంతర్జాతీయ మీడియాలో వార్తలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మాస్కోలోని తన అధికారిక నివాసంలో మెట్లపై నుంచి జారిపడినట్లు న్యూయార్క్ పోస్టు వెల్లడించింది. మెట్లు దిగుతుండగా కాలుజారి ఐదు మెట్లకు కింద పడిపోయినట్లు తెలిపింది. దీంతో 70 పుతిన్ తుంటి ఎముక విరిగిపోయినట్లు పేర్కొన్నది. దీనికారణంగా అతని ప్రమేయం లేకుండానే మలమూత్ర విసర్జన జరుగుతుందని, ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు తన కథనంలో తెలిపింది. అయితే దీనిపై క్రెమ్లిన్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

ఇప్పటికే పుతిన్ చేతులు పర్పుల్ రంగులోకి మారిపోయాయని, గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారని ఇలా రష్యా అధ్యక్షుడి ఆరోగ్యంపై వరుసగా వార్తలు వస్తూనే ఉన్నాయి.

ఇంటర్నెట్ వినియోగంలో వెనుకంజలోనే మహిళలు

న్యూ డిల్లీ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పురుషులతో పోలిస్తే భారతీయ మహిళలు ఇంటర్నెట్ వినియోగంలో ఇంకా వెనుకంజలోనే ఉన్నారు. ఆక్స్‌ఫామ్ ఇండియా అనే ఎన్జీవో సంస్థ నిర్వహించిన అధ్యయనం ఈ విషయాన్ని తెలిపింది. భారత్‌లో ఇంటర్నెట్ వినియోగదారుల్లో మూడోవంతు మంది మహిళలు మాత్రమే ఉన్నారని అధ్యయనం నివేదిక పేర్కొంది. 'ఇండియా ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్-2022 : డిజిటల్ డివైడ్ నివేదికను ఆదివారం విడుదల చేసింది.

సీఎంఐఈ నివేదిక డేటా విశ్లేషణ..

ఆసియా-పసిఫిక్ ప్రాంతం, భారతదేశం 40.4 శాతం లింగ బేధంతో అధ్వాన్నంగా ఉందని అధ్యయనం పేర్కొంది. గ్రామీణ-పట్టణ డిజిటల్ విభజనను నివేదిక సూచిస్తున్నది. సంవత్సరానికి 13 శాతం గణనీయమైన డిజిటల్ వృద్ధి రేటును నమోదు చేస్తున్నప్పటికీ, పట్టణం వాసులతో (67శాతంతో) పోలిస్తే.. గ్రామీణ జనాభాలో 31 శాతం మంది మాత్రమే ఇంటర్నెట్ సేవలను కలిగి ఉన్నారు. జనవరి 2018 నుంచి డిసెంబర్ 2021 వరకు నిర్వహించిన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (అఓఎఇ) ఇంటింటి సర్వే ప్రాథమిక డేటాను ఈ నివేదిక విశ్లేషించింది.

రాష్ట్రాల్లో మహారాష్ట్ర టాప్..

అత్యధికంగా ఇంటర్నెట్‌ను వ్యాప్తిని కలిగి ఉన్న రాష్ట్రాల్లో మహారాష్ట్ర టాప్ ప్లేస్‌లో ఉండగా.. గోవా, కేరళ తర్వాత బిహార్ అత్యల్పంగా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయని నివేదిక పేర్కొంది. ఎన్ఎస్ఎస్ (2017-18) ప్రకారం.. ఏదైనా కోర్సుల్లో చేరిన విద్యార్థుల్లో కేవలం తొమ్మిది శాతం మాత్రమే ఇంటర్నెట్‌తోపాటు కంప్యూటర్‌ను కలిగి ఉన్నారు. '25శాతం మంది మాత్రమే ఎలక్ట్రానిక్ డివైజెస్‌తో ఇంటర్నెట్‌ను వినియోగించగలుగుతున్నారు' అని నివేదిక తెలిపింది. మరో వైపు కరోనా మహమ్మారి తర్వాత డిజిటల్ పేమెంట్స్ భారీగా పెరిగాయని, 2021లో 48.6 బిలియన్ల రిలియల్ టైమ్ డిజిటల్ ట్రాన్సక్షన్స్ జరిగాయని పేర్కొంది. గ్రామీణ భారతదేశంలో ఆర్థిక సేవలను వినియోగించే ఆర్థిక సేవలను ఉపయోగించే ధోరణి ఎస్టీ కుటుంబాల్లో తక్కువగా ఉందని, ఆ తర్వాత ఎస్సీ, ఓబీసీ కుటుంబాలున్నాయి.

ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం.. విద్యుత్ నిలిచిపోవడంతో నలుగురు నవజాత శిశువులు మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ఛత్తీస్‌గఢ్‌లోని ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం జరిగింది. అంబికాపూర్‌లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో నలుగురు నవజాత శిశువులు మృత్యువాత పడ్డారు. 4 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతోనే ఈ నలుగురు పసికందులు చనిపోయినట్టు డాక్టర్లు తెలిపారు.

'ఆ నలుగురు శిశువుల ఆరోగ్య పరిస్థితి విషయమంగా ఉండడంతో స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్‌లో ఉంచారు. వాళ్లలో ఇద్దరినీ వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. అయితే 4 గంటల పాటు విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో ఉదయం 5:30 నుంచి 8:30 గంటల మధ్య నలుగురు చిన్నారులు చనిపోయారు' అని జిల్లా కలెక్టర్ కుందన్ కుమార్ వెల్లండిచారు.

అయితే విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వల్ల ఆ పిల్లలు చనిపోయారనే విషయాన్ని ఆస్పత్రి సిబ్బంది మొదట బయటపెట్టలేదు. కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టడంతో చివరకు అసలు విషయం చెప్పారు.

'ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు ఒక బృందాన్ని నియమించాల్సిందిగా హెల్త్ సెక్రటరీని ఆదేశించాను. ఈ విషాదకరమైన సంఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు తెలుసుకునేందుకు అంబికాపూర్ ఆస్పత్రికి వెళ్తున్నాను. దర్యాప్తు తర్వాత బాధ్యులైన వాళ్లపై చర్యలు తీసుకుంటాం' అని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి టీఎస్ సింగ్ డియో వెల్లడించారు.

పాక్ ఆక్రమిత కశ్మీర్ ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ఇదే సరైన సమయం

న్యూఢిల్లీ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పాక్ ఆక్రమిత కశ్మీర్ ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ఇదే సరైన సమయమని కాంగ్రెస్ సీనియర్ నేత, ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి హరీశ్ రావత్ అన్నారు. పాకిస్థాన్ ప్రస్తుతం బలహీనమైన స్థితిలో ఉన్నదని, ఆ దేశం అక్రమంగా ఆక్రమించిన మన భూభాగాన్ని ఇప్పుడు మనం స్వాధీనం చేసుకోగలమని చెప్పారు. దీనిని ప్రధాని మోదీ ప్రభుత్వం తన అజెండాలో చేర్చుకోవాలని సూచించారు. 'పాకిస్థాన్ అక్రమ ఆక్రమణ నుంచి పీఓకేను విడిపించడం మన బాధ్యత. ఇదే అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాము పార్లమెంటులో తీర్మానం చేశాం. ఇప్పుడు, మోదీ ప్రభుత్వం తన అజెండాలో దీనిని కూడా చేర్చాలి. ప్రస్తుతం పాక్ బలహీనమైన స్థితిలో ఉంది. దీంతో పీఓకేని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ఇదే 'సరైన సమయం' అని రావత్ అన్నారు.

అభ్యుదయ రచయితల సంఘం (గుంటూరు జిల్లా శాఖ)

ఆహ్వానము

చలపాక ప్రకాష్ 'కరోనా నానీలు' హిందీ అనువాదం

కోరోనా का कोहराम

కరోనా కా కొహరామ్ ఆవిష్కరణ

తేది: 10 డిసెంబర్ 2022 శనివారం సాయంత్రం 6 గం.లకు

వేదిక: గుంటూరు పుస్తక మహోత్సవ ప్రాంగణం, ఏ.ఎల్.బి.ఈడి కాలేజ్, లాడ్జి సెంటర్, గుంటూరు

సభాధ్యక్షులు: సోమేపల్లి వెంకట సుబ్బయ్య
అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

పుస్తకావిష్కర్త: పెనుగొండ లక్ష్మీనారాయణ
జాతీయ కార్యదర్శి, అభ్యుదయ రచయితల సంఘం

పుస్తక సమీక్ష: షేక్ కాశింబి
విశ్రాంత హిందీ అధ్యాపకురాలు, కవయిత్రి

హిందీ అనువాద రచయిత: డా. వెన్నా వల్లభరావు
కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

మూలగ్రంథ రచయిత: చలపాక ప్రకాష్

సాహితీ ప్రియులందరికీ ఇదే మా ఆహ్వానం

ములుగు జిల్లా పరిధిలో ఎకో టూరిజం పునః ప్రారంభం

హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ములుగు జిల్లా పరిధిలో లక్నవరం, తాడ్వాయి, బొగత అటవీ ప్రాంతాల్లో ఎకో టూరిజం పునః ప్రారంభమైంది. కరోనా కారణంగా నిలిచిపోయిన పర్యావరణ పర్యాటకాన్ని మళ్లీ ప్రారంభించినట్లు అటవీ శాఖ ప్రకటించింది. తొలి దశలో తాడ్వాయి హట్స్‌తో పాటు, లక్నవరం, బ్లాక్ బెర్రీ ఐలాండ్స్ దగ్గర సైక్లింగ్, ట్రెక్కింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు జిల్లా అటవీ అధికారి కిష్టా గౌడ్ వెల్లడించారు. ఈ పర్యాటక ప్రాంతాలు అన్నీ ఏటూరు నాగారం అభయారణ్యం(వైల్డ్ లైఫ్ శాంక్చురీ) ములుగు జిల్లా పరిధిలోకి వస్తాయి.తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల పర్యాటకులను ఆకర్షించే పర్యాటక ప్రాంతాల్లో లక్నవరంతో పాటు, బొగత జలపాతం ప్రాంతాలు ఉన్నాయి. వీటితో పాటు చుట్టుపక్కల అడవిలో అనేక దర్శనీయ ప్రాంతాలు ఉన్నాయి. రాజధాని హైదరాబాద్ నుంచి సుమారు 250 కిలో మీటర్ల దూరం, ఐదున్నర గంటల ప్రయాణంతో ఇక్కడికి చేరుకోవచ్చు. రాత్రి బసకు లక్నవరం దగ్గర టూరిజం హోటళ్లతో పాటు, తాడ్వాయిలో అటవీశాఖ హట్స్ అందుబాటులో ఉన్నాయి. లక్నవరం, తాడ్వాయి, బొగత చుట్టు పక్కల ప్రాంతాలను కలిపి రెస్పాన్సిబుల్ ఎకో టూరిజం (బాధ్యతాయుతమైన పర్యావరణ పర్యాటకం) సర్క్యూట్ ను అటవీ శాఖ అభివృద్ధి చేస్తోంది. వీటిని సందర్శించాలనుకునే పర్యాటకుల కోసం తెలంగాణ అటవీ శాఖ ప్రత్యేక కార్యక్రమాలను లక్నవరం ఫెస్టివల్ పేరుతో గతంలో అమలు చేసింది. అయితే కరోనా కారణంగా రెండేళ్లకు పైగా ఈ కార్యక్రమాలు నిలిచిపోయాయి. తాజాగా ఇప్పుడు పునఃప్రారంభం జరిగింది.

2020 అమెరికా అధ్యక్ష ఎన్నికలు పెద్ద మోసం.. ట్రంప్ ఆరోపణలు..!

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ 2024 ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. గతంలో జరిగిన అధ్యక్ష ఎన్నికలపై విమర్శలు గుప్పించిన మాజీ అధ్యక్షుడు తాజాగా మరోసారి 2020 ఎన్నికల అంశాన్ని లేవనెత్తారు. ఓ సోషల్ మీడియా పోస్ట్‌లో 2020 ఎన్నికలు 'భారీ మోసం' అని పేర్కొన్న ట్రంప్ అమెరికా రాజ్యాంగాన్ని రద్దు చేయాలని పిలుపునిచ్చారు. తనకు వ్యతిరేకంగా బడా టెక్ కంపెనీలు డెమోక్రాట్లతో జతకట్టాయని ఆరోపించారు.

ట్రంప్ తన సోషల్ మీడియా నెట్‌వర్క్ యాప్ ట్రూత్ పోస్ట్‌లో 2020 ఎన్నికల్లో భారీ మోసం జరిగిందని ఆరోపించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేశారంటూ ఇటీవల ఎలాన్ మస్క్ ప్రకటించిన విషయం తెలిసిందే. 2020 ఎన్నికల సమయంలో జోబైడెన్ టీంతో ట్విట్టర్ మాజీ టీం సంభాషణలు బయటకు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వివరాలను ట్విటర్ సీఈవో ఎలన్ మస్క్ విడుదల చేశారు. ఈ మేరకు ట్రంప్ స్పందించారు. డెమోక్రాట్లతో కలిసి తనకు వ్యతిరేకంగా టెక్ కంపెనీలు కుట్ర పన్నాయని ట్రంప్ ఆరోపించారు. 'మా గొప్ప వ్యవస్థాపకులు తప్పడు, మోసపూరిత ఎన్నికలను కోరుకోలేదు. అలాంటి వాటిని క్షమించరు' అంటూ పోస్ట్ చేశారు.

ట్రంప్ ప్రకటనను ఖండించిన వైట్‌హౌస్

ట్రంప్ ప్రకటనను వైట్‌హౌస్ ఖండించింది. గెలిచినప్పుడే అమెరికాను ప్రేమించలేమని వైట్‌హౌస్ అధికార ప్రతినిధి ఆండ్రూబేట్స్ అన్నారు. రాజ్యాంగం పవిత్రమైందన్న ఆయన.. ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. 2020 ఎన్నికల ఫలితాల కంటే ముందు రాజ్యాంగంలోని అన్ని నియమాలు, నిబంధనలను, ఆర్టికల్స్‌ను రద్దు చేయాలనే ఆలోచన ట్రంప్‌కు ఉండేదని తాము నమ్ముతున్నామని.. అది నేటికీ ఆయన ఆలోచనగా మిగిలిపోయిందన్నారు. 'ట్రంప్ రాజ్యాంగానికి శత్రువు' అని నిజాయితీపరులు ఎవరూ కాదనలేరని అన్నారు.

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించిన గ్రామంలోని ముస్లిం ప్రజలు..

అహ్మదాబాద్, డిసెంబర్5: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలను ఒక గ్రామంలోని ముస్లిం ప్రజలు బహిష్కరించారు. సోమవారం జరిగిన రెండో విడత పోలింగ్‌లో ఆ మతానికి చెందిన వారు ఏ ఒక్కరు కూడా ఓటు వేయలేదు. గుజరాత్‌లోని ఖేడా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 3న ఉంధేలా గ్రామంలోని మసీదు సమీపంలో ఉన్న ఆలయం వద్ద నవరాత్రుల సందర్భంగా గర్బా వేడుక నిర్వహించారు. దీనిపై స్థానిక ముస్లిం ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సుమారు 150 మంది వ్యక్తులు ఆ కార్యక్రమంపై రాళ్లు విసిరారు. విషయం తెలుసుకుని అక్కడకు చేరుకున్న పోలీసులు ముస్లిం యువకులపై లాఠీ చార్జ్ చేశారు. రాళ్లు రువ్విన సంఘటనకు సంబంధించి 43 మందిపై కేసు నమోదు చేశారు. 13 మందిని అరెస్ట్ చేశారు.

కాగా, ఈ సంఘటన నేపథ్యంలో పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నారు. అనంతరం స్థానిక ప్రజలు చూస్తుండగా ముస్లిం యువకుల చేతులను స్తంభానికి లాగి పట్టుకుని లాఠీలతో కొట్టి శిక్షించారు. ఈ వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో పోలీసుల చర్యపై విమర్శలు వెల్లువెత్తడంతో దర్యాప్తునకు ఆదేశించారు.

మరోవైపు పోలీసుల దౌర్జన్యాన్ని ఖండించిన ఉంధేలా గ్రామంలోని ముస్లిం ప్రజలు కీలక నిర్ణయం తీసుకున్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలను వారు బహిష్కరించారు. సోమవారం జరిగిన రెండో విడత పోలింగ్‌లో ఏ ఒక్కరు కూడా ఓటు వేయలేదు.

ఫిలింనగర్ లో వ్యక్తి అనుమానాస్పద మృతి..

హైదరాబాద్, డిసెంబర్ 5: హైదరాబాద్ నగరంలోని బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధి ఫిలిం నగర్ లో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందాడు. మహాత్మా గాంధీ నగర్ బస్తీలో భవనం మీద నుంచి కింద పడిన రామస్వామి అనే వ్యక్తి మృతిచెందారు. భార్యతో మద్యం మత్తులో గోడవ పడి కింద పడ్డాడా ? లేక భార్య తోసేయడంతో కింద పడ్డాడా ? అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీ తరలించారు. బంజారాహిల్స్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పర్వతగిరి శివాలయంలో ధ్వజారోహణ.. పాల్గొన్న మంత్రి దయాకర్‌రావు

వరంగల్, డిసెంబర్ 5: పర్వతగిరి శివాలయంలో ధ్వజారోహణ కార్యక్రమం కనుల పండువలా సాగింది. కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని పర్యవేక్షించారు. దాదాపు 850 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ శివాలయం కోసం ఇప్పటికే రూ.5కోట్లకుపైగా ఖర్చు చేసి ఆలయాన్ని నిర్మించారు. రూ.70లక్షలు దేవాదాయశాఖ నుంచి నిధులు మంజూరు కావడంతో భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

2023 జనవరి 26న పర్వాతల గుడి శివాలయానికి ప్రారంభోత్సవం చేయనుండగా.. సోమవారం ధ్వజస్తంభ ఆరోహణ చేశారు. అప్పటిలోగా గుట్ట మీద ఆలయానికి కావాల్సిన విద్యుత్, మంచినీటి వసతి, రవాణా, భక్తుల సదుపాయాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కల్లెడ రామ్మోహన్ రావు మంత్రికి వివరించారు. శివాలయం చుట్టుపక్కల ఉన్న దాదాపు 200 గ్రామాల ఆలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. శివాలయానికి వచ్చే భక్తులు వాహనాలను నిలిపేందుకు విశాలమైన పార్కింగ్ సదుపాయం కల్పించనున్నట్లు ధర్మకర్త వివరించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన పౌర సన్మాన కార్యక్రమంలో గౌరవ రాష్ట్రపతి గారి ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టాక, తొలి ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భంగా స్నేహపూర్వమైన స్వాగతం లభించింది. ఇందుకు గానూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్ గారికీ, ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారితోపాటుగా 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

తిరుమల-తిరుపతి నుంచి సమస్త దేశ ప్రజలకు ఆశీర్వాదాలు అందించే శ్రీ వెంకటేశ్వరుడు కొలువైన ఈ పవిత్ర భూమికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. సమస్త దేశ ప్రజలకు ఆయురారోగ్యాలు, సమృద్ధిని ప్రసాదించాలని రేపు తిరుపతిలో శ్రీ వెంకటేశ్వరుడి దర్శనం సందర్భంగా ప్రార్థిస్తాను. భగవంతుడు నా ప్రార్థనను స్వీకరిస్తాడని నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. విజయవాడ ప్రజలకు దేవి కనకదుర్గమ్మ ఆశీర్వాదాలు పుష్కలంగా ఉన్నాయి.

గోదావరి, కృష్ణ, పెన్నా, వంశధార, నాగావళి వంటి నదులు ఆంధ్రప్రదేశ్ భూమిని సశ్యశ్యామలం చేస్తున్నాయి. ఈ ప్రాంత సమృద్ధమైన వారసత్వాన్ని కొనసాగించేందుకు అవసరమైన ప్రాణశక్తిని ఇస్తున్నాయి. అందుకే.. మన జీవనాడులైన నదులను సంరక్షించుకోవాలని ఈ సందర్భంగా దేశ ప్రజలను కోరుతున్నాను.

ప్రఖ్యాత బౌద్ధ గురువైన నాగార్జునుడి పేరుతో నాగార్జున సాగర్ ను నిర్మించడం.. అభివృద్ధిని, మన వారసత్వంతో జోడించే అద్భుతమైన ఘట్టంగా భావిస్తున్నాను. నాగార్జున కొండ, అమరావతి ప్రాంతాలు భారతదేశ ఆధ్యాత్మిక వైవిధ్యతకు తార్కాణంగా నిలుస్తున్నాయి. దీంతోపాటుగా మన కళాత్మక శక్తిని కూడా ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి. విజయవాడకు సమీపంలోని కూచిపూడి గ్రామంలో భారతదేశ ప్రఖ్యాత నృత్యకళ 'కూచిపూడి' పేరుతోనే మన సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తోంది.

తెలుగుభాష, సంస్కృతి ప్రాశస్త్యం యావద్భారతానికి చిరపరిచితమే. 'దేశభాషలందు తెలుగు లెస్స' అనే మాట.. భారతీయ భాషల పట్ల మనకున్న గౌరవభావానికి ప్రతీక. కవిత్రయమైన నన్నయ, తిక్కన, ఎర్రనలు భారతీయ భాషల అద్భుతమైన అభివ్యక్తీకరణకు ఉదాహరణలు. భారతీయ భాషల్లోని గొప్పదనాన్ని పున:స్థాపితం చేసే ఈ భావన.. నూతన జాతీయ విద్యావిధానం - 2020లో స్పష్టంగా కనిపిస్తుంది.

మన భారతదేశ గౌరవాన్ని మరింతగా పెంచిన ఆంధ్రప్రదేశ్ గడ్డ ముద్దుబిడ్డ అయిన కవియిత్రి మొల్ల గురించి ఈ సందర్భంగా మనం మాట్లాడుకోవాలి. ఐదున్నర శతాబ్దాల క్రితం వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన కవయిత్రి మొల్ల రాసిన 'మొల్ల రామాయణం' భారత సాహిత్య చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోతుంది. మహిళల పట్ల గౌరవభావాన్ని ప్రదర్శించే ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సుప్రసిద్ధ తెలుగు రచయిత గురజాడ అప్పారావు గారు రాసిన 'కన్యాశుల్కం' నాటకం నేటికీ ప్రత్యేక గుర్తింపును కలిగి ఉంది.

ఆంధ్రప్రదేశ్ లో జన్మించిన శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ గారు.. దాదాపు వందేళ్ల క్రితమే మహిళా సాధికారతకోసం పాటుపడుతూనే.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భూమిక పోషించారు. ఆంధ్ర మహిళా సభను ఏర్పాటుచేసి సమాజ కల్యాణం కోసం చేసిన కృషి చిరస్మరణీయం. దుర్గాబాయి దేశ్ ముఖ్ గారికంటే ముందు.. ఆంధ్రప్రదేశ్ కోడలైన శ్రీమతి సరోజిని నాయుడు గారు.. మహాత్ముని ఉప్పుసత్యాగ్రహంలో ప్రధానంగా వ్యవహరించారు. ఇందుకోసం వారు జైలు జీవితాన్ని కూడా గడపాల్సి వచ్చింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి మహిళా గవర్నర్ గా కూడా వారు ఖ్యాతి గడించారు.

నేను జార్ఖండ్ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో సరోజిని నాయుడు గారిని గుర్తుచేసుకుని వారు చూపిన ఆదర్శాలను పాటించాలని, ధైర్యంగా ప్రజాసేవలో పాల్గొనాలని నిశ్చయించుకున్నాను. దేశ సేవే జీవితమార్గమని సంకల్పించుకున్నాను.

మహిళా సాధికారత, దేశాభివృద్ధి సందర్భంలో.. ఆంధ్రప్రదేశ్ ప్రజల భాగస్వామ్యాన్ని తెలియజేసేందుకు భారతదేశ రెండో రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి మాటలను గుర్తుచేసుకుంటున్నాను. 'తెలుగువారివైన మేం కొన్ని విషయాల్లో అదృష్టవంతులం. మేం సంప్రదాయవాదంగా అంత బలమైన వారిమి కాకపోయినా.. ఔదార్యం విషయంలో, మా భావాలను వెల్లడించే విషయంలో స్పష్టతతో ఉంటాం. అందుకే మా మహిళలు ఇతరులతో పోలిస్తే చాలా స్వేచ్ఛగా ఉంటారు' అని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. వీరితోపాటు మాజీ రాష్ట్రపతి, భారతరత్న శ్రీ వీవీ గిరి, మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి గార్లను గుర్తుచేసుకుని గర్వపడతాను. ఇలాంటి వ్యక్తులను గుర్తుచేసుకోవడం కర్తవ్యపాలనలో ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సందర్భంగా.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆంధ్ర ప్రజల భాగస్వామ్యాన్ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి 125వ జయంత్యుత్సవాలు జరుపుకుంటున్నాం. 27 ఏళ్ల వయసులో దేశ స్వాతంత్ర్య కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు, 25 ఏళ్ల వయసులోనే భరతమాత స్వేచ్ఛకోసం ప్రాణాలు అర్పించిన భగవాన్ బిర్సాముండా వంటి వారు చేసిన త్యాగాల గురించి నేటితరం యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. మన్యం వీరుడి పేరుతో.. 'అల్లూరి సీతారామరాజు స్మారక గిరిజన సంగ్రహాలయా'న్ని ఏర్పాటుచేస్తున్నారన్న విషయం తెలిసి హర్షం వ్యక్తం చేస్తున్నాను. ప్రతి ఏటా నవంబర్ 15న 'జనజాతీయ దినోత్సవం' సందర్భంగా.. మ్యూజియంలు, స్మారకాలు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో యావద్భారత ప్రజల పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సందర్భంలో.. మనకు అందమైన జాతీయ జెండాను అందించిన త్రివర్ణ పతాక రూపకర్త శ్రీ పింగళి వెంకయ్య గారిని మనమంతా స్మరించుకుని వారికి నివాళులు అర్పించాలి.

అమృతకాలంలో ఆధునిక ప్రగతివైపు పయనిస్తున్న నేపథ్యంలో.. దేశవ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక రంగంలో ఆంధ్రప్రదేశ్ పోషిస్తున్న భూమికను దేశ ప్రజలు గుర్తుపెట్టుకుంటారు.

నేటికి వందేళ్ల ముందు, 1922లో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఫార్మసీ విషయాన్ని విస్తృతంగా అధ్యయనం చేసి బయో కెమిస్ట్రీ రంగంలో విశేషమైన పాత్ర పోషించిన శ్రీ ఎల్లాప్రగడ సుబ్బారావు గారి గురించి కూడా నేటి యువత తెలుసుకోవాలి. వీరి ప్రయోగాల కారణంగానే మానవాళికి అవసరమైన ఎన్నో ఔషధాల సృష్టి జరిగింది. అలోపతితోపాటు ఆయుర్వేదంలోనూ వారికున్న అభిరుచిని ప్రత్యేకంగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా నూతన జాతీయ విద్యా విధానం - 2020 ను ప్రస్తావించదలచుకున్నాను. ఎన్ ఈపీ - 2020లో మన సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూనే.. ఆధునిక ప్రపంచంలో మనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పర్చుకునే దిశగా ప్రత్యేకమైన కార్యాచరణ ఉంది. దీన్నే వందేళ్లకు ముందు ఎల్లాప్రగడ సుబ్బారావు గారు చేసి చూపించారు.

ఆధునిక సాంకేతికత విషయంలో ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోటలోని ఇస్రో.. ఎప్పటికప్పుడు సరికొత్త రికార్డులు సృష్టి?స్తోంది. ఆధునిక సాంకేతికత మరో ముఖ్యంగా సమాచార విప్లవం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు.. యావత్ ప్రపంచంలో భారతదేశ కీర్తి పతాకను ఎగురవేస్తున్నారు. అంతేకాదు ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు అవకాశం ఉన్నచోటల్లా సాంకేతిక రంగంలో తమ సత్తాచాటుతున్నారు.

గవర్నర్ శ్రీ హరిచందన్ బిశ్వభూషణ్ గారి మార్గదర్శనంలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో, ఆంధ్రప్రదేశ్ ప్రజల సంపూర్ణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ఇలాగే ముందడుగేయాలని ఆకాంక్షిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రజలు దేశ పురోగతిలో తమ భాగస్వామ్యాన్ని ఇకపైనా ఇలాగే కొనసాగిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను.

మేడ్స్ ఫార్మసీని ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, డిసెంబర్ 5 : (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం 4వ డివిజన్ ఖానాపురం నందు నూతనంగా ఏర్పాటు చేసిన మేడ్స్ ఫార్మసీ షాప్ ను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు.

ప్రారంభం సందర్భంగా మందులపై 20% డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్లు దండా జ్యోతి రెడ్డి, కోటి, దోరేపల్లి శ్వేత తదితరులు ఉన్నారు.

తపాలా విభాగంతో కలిసి లేఖా రచనా ఉత్సవమైన డాక్‌రూమ్‌ను నిర్వహించిన సాంస్కృతిక మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: భారత దేశంలో లేఖా రచన కళను పునరుద్ధరించేందుకు డిజిటల్ డిటాక్స్ చేయాలన్న లక్ష్యంతో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, గాంధీ స్మృతి, దర్శన్ సమితి మద్దతుతో ఇండియా పోస్ట్ (భారత తపాలా) విశిష్టమైన లేఖా రచనా కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ ఉత్సవం ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో ముఖ్య అతిథి అయిన గాంధీ స్మృతి, దర్శన్ సమితి వైస్ చైర్మన్ శ్రీ విజయ్ గోయెల్, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత తపాలా నుంచి వచ్చిన గౌరవ అతిథులు, మద్దతునిచ్చిన ఇతర భాగస్వాములు, వివిధ రంగాలకు చెందిన వ్యక్తుల సమక్షంలో ప్రారంభం అయింది. మన చరిత్ర, సంస్కృతిలో గొప్ప అంశమైన చేతివ్రాతతో సమాచారాన్ని ఇవ్వడాన్ని పునరుద్ధరించే ప్రయత్నంలో డాక్ రూం వంటి చొరవను చేపట్టడం పట్ల నేను ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను అని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ఉమా నందూరి పేర్కొన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఆధ్వర్యంలో, ప్రజల సంక్షేమం, ఆరోగ్యం కోసం అనేక కార్యకలాపాలు చేపడుతున్నాం. డిజిటల్ నిర్విషీకరణ అన్నది తక్షణ అవసరం, ఇటువంటి చొరవలు ప్రజలు కలాలను, కాగితాలను చేపట్టి అధ్యయనానికి, సమాచార మార్పిడికి ఒక శక్తిమంతమైన పరికరంగా ఉపయోగించేందుకు ప్రేరణను, స్ఫూర్తినిస్తాయన్నారు.

వినూత్నమైన, సృజనాత్మకమైన, ఆకర్షణీయమైన మార్గాల్లో అక్షరాలు రాయడానికి పిల్లలకు, వయోజనులైన వ్యక్తులకు పునఃపరిచయం చేయడానికి ఉద్దేశించిన ప్రత్యేకమైన వేడుకలో లేఖలు రాసి, పోస్ట్ చేయడం అనే అంశాలలో పోటీలు, వర్క్‌షాప్‌లు నిర్వహించింది.

ఈ వేడుకలలో లేఖలు రాయడం వట్ల అన్ని వయసుల వారినీ ఆకర్షించేందుకు వినోదకరమైన రీతులలో తపాలా విభాగం సంగీతం, నాటకాలు, నాట్యం, స్టాండప్ కామెడీ, షాపింగ్, ఆహారం, ఇంటరాక్టివ్ డెమొల వంటి ప్రదర్శనలను నిర్వహించింది. తపాలా బిళ్లల సేకరణ, చక్కటి దస్తూరీ, స్టేషనరీ రూపకల్పన, చేతిరాతను మెరుగుపరచుకోవడం, గ్రాఫాలజీ (లిప్యధ్యయనం), ఆరిగామి వంటి సృజనాత్మక కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా నిర్వహించారు.

ఖమ్మం కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా

పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, రైతులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిరసన ధర్నా

ఖమ్మం డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్):.రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులు భూమిపై హక్కులు కోల్పోయారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు.గత ప్రభుత్వాలు రాష్ట్రంలో 24లక్షల ఎకరాలను పంపిణీ చేయగా 12లక్షల ఎకరాలను పార్ట్-బిలో నమోదు చేసి రైతులను ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్న దని విమర్శించారు.ధరణి పోర్టల్ తీసుకొచ్చి రికార్డులను నమోదు చేస్తున్న క్రమంలో జరిగిన పొరపాట్లను సైతం అధికారులు పరిష్కారం చేయకుండ రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.భూ సేకరణ చేసిన సర్వే నెంబర్ భూమిని మొత్తాన్ని ప్రోహిబిటెడ్ లిస్టులో పెట్టడం సరికాదని,పార్టు-ఎలో అధికారులు తప్పుగా నమోదు చేసిన పట్టాదారు ఇంటి పేరు, తండ్రి పేరు, సర్వే నెంబర్, విస్తీర్ణం తదితర పొరపాట్లను అధికారులు సత్వరమే సరిచేయాలని డిమాండ్ చేసారు.అధికారంలోకి వస్తే 3 ఎకరాలు భూమి పంపిణీ చేస్తామని వాగ్దానం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను అభివృద్ధి కోసమని గుంజుకోవడం అన్యాయం మన్నరు.టిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాల్లో భూ పంపిణీ జరుగలేదు.అసైన్డ్ కమిటీలు రద్దు చేసి భూ పంపిణీ గురించి 8 ఏండ్లుగా ఊసే ఎత్తని సర్కార్ఇండ్లు లేని నిరుపేదలకు గత ప్రభుత్వాలు భూములు కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాయి.8 సంవత్సరాలుగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వడానికి భూ సేకరణ చేయడం లేదు.గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను అభివృద్ధి పేరిట బలవంతంగా గుంజుకొని పేదలను మరింత పేదలుగా మార్చుతున్న సర్కార్ గత ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జమబంధీ నిర్వహించేవి. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో జమబంధీ రికార్డుల నమోదు సక్రమంగా జరుగడం లేదు.సంక్లిష్టమైన వ్యవస్థతో రైతులను ఇబ్బంది పెడుతున్న టిఆర్ఎస్ సర్కార్ధరణిలో ఉన్న అవకతవకలను సరిచేసి రైతుల సమస్యలు పరిష్కారించాలిరాష్ట్రంలో భూ పంపిణీ కార్యాక్రమాన్ని వెంటనే ప్రారంభించాలి.రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి పట్టాలు ఇవ్వాలి.ఆసైన్డ్, ఇనాం భూముల్లో కబ్జాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పట్టాలు ఇవ్వాలి.ప్రొహిబిటెడ్ లిస్టులో ఉన్న భూములకు సంబంధించిన రైతుల సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలిఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మెన్ చంద లింగయ్యదొర, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు దాసరి దానియేలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు శేఖర్, బొందయ్య, సౌజన్య, సంతోష్, వీరభద్రం, కార్యక్రమ పర్యవేక్షకులు జయప్రకాశ్, పిసిసి సభ్యులు రాందాసునాయక్, నాగేశ్వర్ రావు, వడ్డె నారయణరావు, మనోహర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాయకులు బుల్లెట్ బాబు, మల్లెల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే వ్యక్తిని వివాహం చేసుకున్న కవల అక్కా చెల్లెలు..

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ఓ కవల అక్కా చెల్లెలు ఓకే వ్యక్తిని వివాహం చేసుకున్నారు. ఈ సంఘటన మహారాష్ట్రలో చోటు చేసుకుంది. షోలాపూర్‌లో ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఒకే వ్యక్తిని పెళ్లాడారు. ప్రస్తుతం ఈ పెళ్లి వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లా మల్షిరాస్ తాలూకాలో ఐటీ ఇంజినీర్లుగా ఉన్న సోదరీమణులు ఓ వ్యక్తిని వివాహం చేసుకున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబాలు కూడా అభ్యంతరం చెప్పకపోవడం గమనార్హం. పెళ్లి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, నెటిజన్లు ఈ వివాహం చెల్లుబాటు అవుతుందా లేదా హిందూ వివాహ చట్టం ప్రకారం అనుమతించబడిందా లేదా అని కామెంట్స్ చేస్తున్నారు.

చిన్నప్పటి నుంచి ఒకే ఇంట్లో కలిసి పెరగడంతో.. వారు పెళ్లి కూడా ఒకే వ్యక్తిని పెళ్లి చేసుకోవాలని అనుకున్నారు. దీంతో అక్కాచెల్లెళ్లిద్దరూ అతుల్ అనే వ్యక్తితో పెళ్లి చేయాలని నిర్ణయించుకున్నారు. వరుడు అతుల్ మల్షిరాస్ తాలూకా నివాసి. అతనికి ముంబైలో ట్రావెల్ ఏజెన్సీ వ్యాపారం ఉంది. కాగా.. వధువులకు తండ్రి చిన్నప్పుడే చనిపోయారు. తండ్ర

పేదలకు ఉచిత విద్య, వైద్యమే లక్ష్యం

యాదాద్రి, డిసెంబర్5: : పేదలకు ఉచితంగా వైద్యం, విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎన్‌డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట మండలం మహబూబ్‌పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన సిద్దులు, ఎల్లంల మల్లయ్య, సోకం మల్లయ్య ఆధ్వర్యంలో 100 మంది కాంగ్రెస్ నాయకులు గుట్ట పట్టణంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ప్రత్యేక చొరవతో చరిత్రలో నిలిచే విధంగా యాదగిరిగుట్ట పట్టణంలో 100 పడకల దవాఖాన మంజూరయ్యిందని తెలిపారు.

నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించేందుకు సీడీపీ నిధుల్లో 40 శాతం కేటాయించామని స్పష్టం చేశారు. ఆలేరు పట్టణంలో తమ సొంత డబ్బులతో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు లబ్ధి పొందుతున్నారని, మరింత మందికి సైతం డయాలసిస్‌ను అందించాలన్న లక్ష్యంతో రాబోవు రోజుల్లో సెంటర్‌ను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జైన్ ట్రస్ట్‌తో సంప్రదించామని, వారు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ఎంతో మంది నాయకులు వచ్చారు కానీ, ఏ ఒక్కరూ సీఎం కేసీఆర్‌లా ముందుకు వచ్చి యాదాద్రిని ఇంత గొప్పగా పునర్నిర్మించాలన్న ఆలోచన చేయలేదని కాంగ్రెస్ పార్టీకి ఆలేరులో తావులేదని తెలిపారు. ఎంతో మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు టీఆర్ఎస్‌లో చేరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. రాబోవు రోజుల్లో చేరికల పరంపర కొనసాగుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, రైతుబంధు సమితి సభ్యుడు మిట్ట వెంకటయ్య, మహబూబ్‌పేట సర్పంచ్ ఆరె స్వరూపామల్లేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ కందడి రంగారెడ్డి, పీఏసీఎస్ డైరక్టర్ ఆరె రమేశ్‌గౌడ్, ఉప సర్పంచ్ ప్రభాకర్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గాజుల రఘుపతి, సోషల్ మీడియా కన్వీనర్ భరత్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులకు ఎలాంటి కాలయాపన లేకుండా తక్షణమే స్పందించి పరిష్కరించాలి

మెదక్, డిసెంబర్ 5 నేటినిజం ప్రతినిధి):ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులకు ఎలాంటి కాలయాపన లేకుండా తక్షణమే స్పందించి పరిష్కరించవలసినదిగా అదనపు కలెక్టర్ రమేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం వచ్చిన 80 వినతులను అదనపు కలెక్టర్ రమేష్, డి.ఎస్.ఓ. శ్రీనివాస్ లు తీసుకొని అట్టి వినతుల పై తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు.ఇందులో ధరణి,భూ సమస్యలకు సంబంధించి 50 దరఖాస్తులు, పింఛనలకు సంబంధించి 4, పోడు భూములు 12, జిల్లా పంచాయతీ 4, మహిళా,వికలాంగుల సంక్షేమం 1, గ్రౌండ్ వాటర్ 1, ఇతర శాఖలకు సంబంధించి 8 వినతులు వచ్చాయి. వినతులు ఇలా..... కౌడిపల్లి మండలం రాయిలాపూర్ గ్రామా తాండాలోని సర్వే నెంబరు 393, 394, 387, 388 లో కొంత మంది రైతులకు మాత్రమే కొత్త పాస్ పుస్తకాలు వచ్చాయని, ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసిన భూములకు పాస్ పుస్తకాలు ఇచ్చి, ఎన్నో సంవత్సరాలుగా భూమి సాగుచేస్తున్న నిరుపేదలకు పాస్ పుస్తకాలు ఇవ్వలేదని, తక్షణమే ఇప్పించవలసిందిగా ఆ తండా రైతులు రాజు, భక్య తదితరులు ఫిర్యాదు చేయగా తగు విచారణ జరిపి నివేదిక అందాజేయవలసినదిగా నర్సాపూర్ ఆర్డీఓ కు సూచించారు. కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 70 లో గత 50 సంవత్సరాల నుండి కాస్తు చేస్తున్న వారికి పట్టాలు ఇవ్వకుండా 2.39 ఎకరాల భూమిని స్థానిక ఏం.పి .టి.సి లోను కోసం, రైతు బంధు కోసం తనపేరున పట్టా చేసుకొన్నారని అది రద్దుపరచి అర్హులకు అందజేయవలసినదిగా ఆ గ్రామా ప్రజలు శ్రీనివాస్ గౌడ్ తదితరులు విజ్ఞప్తి చేశారు.కొల్చారం మండలం చిన్న ఘన్పూర్ లో ఉన్న ఐ.ఏం.ఎఫ్.ఎల్. డిపోలో స్థాయిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవలసినదిగా ఐ.ఏం.ఎల్ డిపో హమాలీ ఉద్యమ కమిటీ విజ్ఞప్తి చేయగా పరిశీలించవలసినదిగా కార్మిక శాఖకు సూచించారు.వడ్డెర కులానికి న్యాయబద్ధంగా రావలసిన హక్కులు, తదితర 9 డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లవలసినదిగా తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు విజ్ఞప్తి చేశారు.బ్రతుకు దెరువు కోసం ఇతరప్రాంతాలకు వెళ్లగా గోల్కొండ వీధిలోని మా ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణాలు చేస్తున్నారని తగు చర్యలు తీసుకోవలసిందిగా ఐతారం సాయిలు విజ్ఞప్తి చేయా గా పరిశీలించవలసినదిగా మునిసిపల్ కమిషనర్ కు సూచించారు.శివ్వంపేట మండలం బొజాతాండా లో 156 సర్వే నెంబరులో 3 ఎకరాల భూమిని మా ముత్తాతల నుండి సాగుచేయుచున్నామని పోడు పట్టా ఇవ్వవలసినదిగా అజిమేర శేఖర్ విజ్ఞప్తి చేసగా పరిశీలించవలసినదిగా జిల్లా గిరిజన అభివృధి అధికారికి సూచించారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో నాకు డ్రాలో నాకు 22 బ్లాక్ ఎఫ్ 1 రాగా ఇంతవరకు ఇంటి పట్టా ఇవ్వలేదని తూప్రాన్ వాసి తస్లిమా సుల్తానా ఫిర్యాదు చేశారు. వెల్దుర్తి మండలం యశ్వంత్ రావు పేట లోని సర్వే నెంబరు 52/80/1 లో మా తాతాల కాలం నుండి 3 ఎకరాలు సాగు చేస్తున్నామని పోడు హక్కు కల్పించవలసినదిగా మహేష్ కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సిపిఒ కాసిం, పశు సంవర్ధక శాఖాధికారి విజయ శేఖర్ రెడ్డి, ఆబ్కారీ అధికారి రజాక్, నీటిపారుదల ఈ ఈ శ్రీనివాస్ రావు, డీఎస్ డిఓ విజయలక్ష్మి, మైనారిటీ అధికారి జెంలా నాయక్, డి.ఎఫ్.ఓ రవి ప్రసాద్, మెప్మా పిడి ఇందిర తదితరులు పాల్గొన్నారు. ,

ధాన్యం సేకరణలో విధుల పట్ల నిర్లక్ష్యం

మెదక్, డిసెంబర్ 5 నేటినిజం ప్రతినిధి):ధాన్యం సేకరణలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపాల్ ను తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ కమిషనర్ కు సరెండర్ చేశామని జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు సకాలంలో లారీలను పంపకపోవడం, లారీలు సమకూర్చి ధాన్యం బస్తాలు వేసుకొవడానికి కాంట్రాక్టర్లు, డ్రైవర్లు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు దృష్టికి వచ్చినా అధికారిగా విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, అవసరమైన గన్ని బ్యాగులను కొనుగోలు కేంద్రాలకు సకాలంలో సమకూర్చకపోవడం తదితర కారణాల దృష్ట్యా జిల్లా యంత్రాగనికి అప్రతిష్ట తెచ్చారని ఆయన తెలిపారు. అదేవిధంగా రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో చెల్లించడంలో, ట్రాన్స్ పోర్ట్ చార్జీలు చెల్లించడంలో, ధాన్యం సేకరణ ఏజెన్సీల నుండి అగ్రిమెంట్లు సేకరించడం తదితర విషయాలలో విధులు నిర్వహించడం పట్ల విఫలమైనందుకు గోపాల్ ను సరెండర్ చేశామని ఆయన తెలిపారు. ఇట్టి జిల్లా మేనేజర్ భాద్యతలను జిల్లా పౌర సరఫరాల అధికారికి ఇస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు.

ఆకాష్ ఆయుధ వ్యవస్థ (భారత సైనిక రకం) ఏహెచ్ఎస్‌పీని క్షిపణి వ్యవస్థల నాణ్యత నిర్ధారణ ఏజెన్సీకి అప్పగించిన డీఆర్‌డీవో

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో), హైదరాబాద్‌లోని క్షిపణి వ్యవస్థల నాణ్యత నిర్ధరణ ఏజెన్సీకి (ఎంఎంస్క్యూఏఏ) ఆకాష్ ఆయుధ వ్యవస్థ (భారత సైనిక రకం) రహస్య వివరాలను కలిగి ఉండడానికి, నమూనాల సరఫరా అధికారాన్ని (ఏహెచ్ఎస్‌పీ) డిసెంబర్ 03, 2022న అప్పగించింది. ఆకాశ్ ఆయుద్ధ వ్యవస్థను రూపొందించిన, నోడల్ ఏజెన్సీగా ఉన్న రక్షణ పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాలలో (డీఆర్‌డీఎల్) ఈ కార్యక్రమం జరిగింది. ఏహెచ్ఎస్‌పీ బదిలీలో భాగంగా సాంకేతిక అంశాలు ఉ నాణ్యత పత్రాలు, పూర్తి ఆయుధ వ్యవస్థ భాగాల నమూనాలను సీలు చేసి ప్రాజెక్ట్ ఆకాష్ ద్వారా ఎంఎంస్క్యూఏఏకి అప్పగించారు.

డీఆర్‌డీవో, భారత సైన్యం, రక్షణ పరిశ్రమను రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. ఏహెచ్ఎన్‌పీ బదిలీని కీలక మైలురాయిగా అభివర్ణించారు. సేవల అవసరాలను తీర్చడంలో ఇది విజయవంతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఏహెచ్ఎస్‌పీ ద్వారా క్షిపణులు, బహుళ క్షేత్ర వ్యవస్థలతో కూడిన సంక్లిష్ట వ్యవస్థను క్షిపణి క్లస్టర్ నుంచి ఎంఎంస్క్యూఏఏ బదిలీ చేసినందుకు రక్షణ విభాగం ఆర్‌ఉడీ కార్యదర్శి, డీఆర్‌డీవో ఛైర్మన్ డా.సమీర్ వి కామత్ ప్రాజెక్ట్ ఆకాష్ బృందాన్ని అభినందించారు. భవిష్యత్తులో తయారయ్యే క్షిపణి వ్యవస్థల కోసం ప్రస్తుత బదిలీ ప్రక్రియ ఒక మార్గాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.

స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన మొట్టమొదటి అత్యాధునిక ఉ ్మెంట్ (ఇంజినీర్స్); ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్; ఆర్మమెంట్ రీసెర్చ్ ఉ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్; హై ఎనర్జీ మెటీరియల్స్ రీసెర్చ్ లాబొరేటరీ, వెహికల్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్. భారత్ డైనమిక్స్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, లార్సెన్ ఉ టూబ్రో, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, బీఈఎంఎల్ లిమిటెడ్‌తో పాటు మరికొన్ని సహా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఈ వ్యవస్థ ఉత్పత్తిలో పాల్గొంటాయి.

భారతదేశ వృద్ధి ఇంజిన్ యువత .. ప్రపంచ వృద్ధి ఇంజిన్ భారతదేశం - కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: భారతదేశ అభివృద్ధిలో ఇంజిన్ గా మారిన యువత నైపుణ్యాన్ని, సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుని క్రియాశీలకంగా వ్యవహరిస్తూ నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తూ బలమైన శక్తిగా అభివృద్ధి చెందాలని కేంద్ర సమాచార ప్రసార కాస్టింగ్ మంత్రి అనురాగ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. నూతన విద్యా విధానం (ఔఇఖ) ద్వారా అందుబాటులోకి వచ్చిన బహుళ విద్యా విధానం ద్వారా సంపూర్ణ విద్యను అభ్యసించి దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలిచి దేశం, ప్రజల అభివృద్ధికి సహకరించాలని ఆయన అన్నారు.నైపుణ్యం కలిగిన యువకులు జాతీయ ఆస్తి గా తమ కుటుంబం, దేశం, దేశ ప్రజలకు సేవలు అందించగలుగుతారని శ్రీ అనురాగ్ సింగ్ అన్నారు.

ఈరోజు జరిగిన హిసార్‌లోని ఓం స్టెర్లింగ్ గ్లోబల్ యూనివర్సిటీ స్నాతకోత్సవం లో శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్నాతక ఉపన్యాసం ఇచ్చారు. విశ్వవిద్యాలయాలు మరియు విద్యాసంస్థలు క్రీడా మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయాలని మంత్రి సూచించారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో యువత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.' ఫిట్‌నెస్ కా డోస్ , ఆదా గంటా రోజ్' నినాదం ఆరోగ్య రక్షణలో కీలకంగా ఉంటుందని అన్నారు. భారతదేశం అధ్యక్షతన జరగనున్న జీ -20 కార్యక్రమాల్లో భాగంగా యువజన సదస్సు కూడా ఉంటుంది అని మంత్రి తెలిపారు. .హర్యానా రాష్ట్రానికి చెందిన రైతులు, క్రీడాకారులు, బాలికలు తమ రంగాల్లో రాష్ట్రానికి, దేశానికి గుర్తింపు తీసుకు రావడానికి చేస్తున్న కృషిని మంత్రి కొనియాడారు.

విశ్వవిద్యాలయం మొట్టమొదటి స్నాతకోత్సవంలో గ్రాడ్యుయేషన్ మరియు డిగ్రీలు పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. దేశంలో 750 ప్రాంతాల్లో 'యువ సంవాద్' నిర్వహిస్తున్నట్లు శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ తెలిపారు.

స్నాతకోత్సవంలో 815 మంది విద్యార్థులకు డిగ్రీ, డిప్లొమా, 15 అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు పూర్తి చేసిన 184 మంది విద్యార్థులు, 59 పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు పూర్తి చేసిన 426 మంది విద్యార్థులు డిగ్రీలు ప్రదానం చేశారు. 14 డిప్లొమా కోర్సులకు చెందిన 178 మంది విద్యార్థులు డిప్లొమాలు ప్రదానం చేశారు. వివిధ విభాగాలకు చెందిన ముగ్గురు విద్యార్థుల బంగారు పతకాలు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 8 మందికి మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు.

శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ కమ్యూనిటీ రేడియో స్టేషన్ 90.0 'భవ్యవాణి'ని ప్రారంభించారు. దీనిని హిసార్‌లోని ఓం స్టెర్లింగ్ గ్లోబల్ విశ్వవిద్యాలయం జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్ విభాగంలో నెలకొల్పారు. కేంద్ర మంత్రి ప్రసంగాన్ని స్టేషన్ ప్రసారం చేసింది. హిసార్ లోక్‌సభ ఎంపి శ్రీ బ్రిజేంద్ర సింగ్, హర్యానా పట్టణ స్థానిక సంస్థల మంత్రి డాక్టర్ కమల్ గుప్తా మరియు ఇతర ప్రముఖులు స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

హిసార్‌లోని దూరదర్శన్ కేంద్రం మరియు ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌లను కేంద్ర మంత్రి సందర్శించి వాటి పనితీరును సమీక్షించారు.

శ్రీ భూపేందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసి) 189వ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: 'నిర్మాన్ సే శక్తి' కార్యక్రమం కింద ఈఎస్ఐసి తన మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్‌తో పాటు ఆధునీకరిస్తోందని తెలిపిన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ త్రిపురలోని అగర్తలలో గల శ్యామ్లిబజార్‌తో పాటు కేరళలోని ఇడుక్కిలో 100 పడకల ఆస్పత్రులను ఏర్పాటు చేయనున్న ఈఎస్ఐసి నర్సింగ్ కళాశాలల్లో బీమా పొందిన వ్యక్తుల వార్డుకు సీట్ల సంఖ్యను పెంచడంతో రాబోయే సెషన్ల నుండి పిహెచ్‌డి, ఎండీఎస్, నర్సింగ్ మరియు పారా మెడికల్ కోర్సులను ప్రారంభించనున్న ఈఎస్ఐసి ఈక్విటీలో మిగులు నిధుల పెట్టుబడులకు ఆమోదం, మార్పిడి ట్రేడెడ్ ఫండ్‌లకు పరిమితం చేయబడింది. నెలవారీ డిజిటల్ జర్నల్ -ఈఎస్ఐ సమాచార్‌ను విడుదల చేసిన కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిఉద్యోగుల స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 189వ సమావేశం ఈరోజు ఈఎస్ఐసి ప్రధాన కార్యాలయంలో కేంద్ర కార్మిక మరియు ఉపాధి, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక కార్యక్రమాలను ప్రకటించారు.

ఈఎస్ఐ స్కీమ్ పరిధిలోకి వస్తున్న బీమా కార్మికులు మరియు వారిపై ఆధారపడిన వారి సంఖ్య గణనీయంగా పెరగడాన్ని గుర్తించిన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ ఈ నేపథ్యంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని ఈఎస్ఐసిని ఆదేశించారు. ఈఎస్ఐసి ఆసుపత్రులు మరియు డిస్పెన్సరీల మౌలిక సదుపాయాలను దశలవారీగా బలోపేతం చేయడానికి మరియు ఆధునీకరించడానికి 'నిర్మాన్ సే శక్తి' కార్యక్రమం ప్రారంభించబడిందని ఆయన తెలిపారు. ఈఎస్ఐసి తన ప్రాజెక్ట్‌ల నిర్మాణం మరియు పర్యవేక్షణ కోసం డ్రోన్‌లు మరియు ఆన్‌లైన్ రియల్ టైమ్ డాష్‌బోర్డ్ వంటి తాజా సాంకేతికతలను అవలంబించాలని భారత ప్రభుత్వ కార్మిక మరియు ఉపాధి మరియు పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తేలి తెలియజేశారు.

ఆరోగ్య పరిరక్షణ మరియు ప్రయోజనాలను మెరుగుపరచడంతో పాటు ఈఎస్ఐ పథకం పరిధిలోకి వచ్చే ఇన్సూర్డ్ కార్మికుల నిర్వహణ కోసం ఈఎస్ఐసి యొక్క మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అగర్తలలోని శ్యామ్లి బజార్ మరియు కేరళలోని ఇడుక్కిలో వంద పడకల ఆస్పత్రులను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలకు ఈఎస్ఐసి ఆమోదం తెలిపింది. ఈ ఒక్కో వంద పడకల ఆస్పత్రి 60వేల మంది లబ్ధిదారుల వైద్య అవసరాలను తీర్చగలవు. ఈఎస్ఐసి మెడికల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో వార్డు ఆఫ్ ఐపీస్ కోటా కింద అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పెరగడాన్ని పరిగణనలోకి తీసుకుని గుల్బర్గా మరియు బెంగళూరులో రెండు ఈఎస్ఐసి నర్సింగ్ కాలేజీలలో వార్డుల ఇన్సూర్డ్ పర్సన్స్ (ఐపిస్) కేటగిరీ కింద సీట్ల సంఖ్యను పెంచే ప్రతిపాదనను కార్పొరేషన్ ఆమోదించింది. అంతేకాకుండా దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న తన వైద్య సంస్థల్లో పిహెచ్‌డి,ఎండీఎస్, నర్సింగ్ మరియు పారామెడికల్ కోర్సులను ప్రారంభించే ప్రతిపాదనను కూడా ఈఎస్ఐ కార్పొరేషన్ ఆమోదించింది.

డెట్ సాధనాలపై తక్కువ రాబడి మరియు వైవిధ్యం అవసరం కారణంగా ఈక్విటీలో మిగులు నిధుల పెట్టుబడులకు ఈఎస్ఐ కార్పొరేషన్ ఆమోదం తెలిపింది. అయితే ఇది ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌లకు పరిమితం చేయబడింది. రెండు త్రైమాసికాల సమీక్ష తర్వాత ప్రారంభ పెట్టుబడి 5% వద్ద ప్రారంభమవుతుంది మరియు క్రమంగా 15% వరకు పెరుగుతుంది. పెట్టుబడి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ అంటే నిఫ్టీ50 మరియు సెన్సెక్స్‌లో పరిమితం చేయబడుతుంది. ఇది ఏఎమ్‌సిల ఫండ్ మేనేజర్‌లచే నిర్వహించబడుతుంది. ఈక్విటీ పెట్టుబడిని ప్రస్తుత కస్టోడియన్, ఎక్స్‌టర్నల్ కాన్కరెంట్ ఆడిటర్ మరియు ఈక్విటీ కోసం ఇటిఎఫ్ నిర్వహణతో పాటు డెట్ ఇన్వెస్ట్‌మెంట్‌లను చూసుకునే కన్సల్టెంట్ పర్యవేక్షిస్తారు.

ఈఎస్ఐ కార్పొరేషన్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ విభాగం (పిఎండి) కింద ఇంజనీరింగ్ విభాగం వార్షిక మరమ్మతు నిర్వహణ ఉ నిర్వహణ పని (ఏఆర్ఎంఓ) మరియు స్పెషల్ రిపేర్ (ఎస్ఆర్) పనుల అమలుకు ఈఎస్ఐ కార్పొరేషన్ ప్రాథమిక ఆమోదం పొందింది.సిపిడబ్ల్యూడితో పాటు కేంద్ర / రాష్ట్ర పిఎస్‌యుల ద్వారా ఈఎస్ఐ సిలో మూలధన పనులను అమలు చేయాలని కూడా నిర్ణయించారు. అటువంటి సెంట్రల్/స్టేట్ పిఎస్‌యుకు చెందిన తాజా ఎంప్యానెల్‌మెంట్ నిర్ణీత సమయంలో ఎంప్యానెల్‌మెంట్ కోసం ఈఎస్ఐసి ద్వారా ఆహ్వానించబడుతుంది.మనేసర్‌లోని 500 పడకల ఇఎస్ఐసి హాస్పిటల్‌కు చెందిన ఆర్కిటెక్చరల్ డిజైన్ పోటీలో గెలుపొందిన ఇద్దరు విజేతలను 2 లక్షలు మరియు రూ. 1.5 లక్షల ప్రైజ్ మనీతో కేంద్ర కార్మిక మంత్రి సత్కరించారు. మనేసర్‌లో 500 పడకల ఈఎస్ఐసి ఆసుపత్రికి శంకుస్థాపన సందర్భంగా డిజైన్ పోటీని కేంద్ర కార్మిక మంత్రి ప్రకటించారు. మనేసర్‌లోని ఈఎస్ఐసి హాస్పిటల్‌లో అత్యుత్తమ నిర్మాణ డిజైన్‌లను రూపొందించడానికి యువ ఆర్కిటెక్ట్ విద్యార్థులను ప్రోత్సహించడానికి మరియు అవకాశాలను అందించడానికి ఈ పోటీ నిర్వహించబడింది. గుజరాత్‌లోని సనంద్ మరియు కలోల్‌లోని ఈఎస్ఐసి హాస్పిటల్స్ కోసం కూడా ఇలాంటి పోటీ నిర్వహించబడుతోంది.

ఈ సమావేశంలో శ్రీ భూపేందర్ యాదవ్ ఈఎస్ఐసికు చెందిన నెలవారీ డిజిటల్ జర్నల్ - 'ఈఎస్ఐ సమాచార్' మొదటి సంచికను విడుదల చేశారు.

కార్పొరేషన్ యొక్క 2021-22 సంవత్సరానికి సంబంధించిన వార్షిక ఖాతాలు, కాగ్ నివేదిక మరియు 2021-22 సంవత్సరానికి ఈఎస్ఐ కార్పొరేషన్ యొక్క వార్షిక నివేదికతో పాటు దాని విశ్లేషణతో పాటు కార్పొరేషన్‌చే ఆమోదించబడింది. ఇది ఇప్పుడు భారత ప్రభుత్వ కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటులో ఉంచబడుతుంది.

బాపట్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు అయ్యప్ప భక్తులు మృతి

బాపట్ల డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందారు. సోమవారం ఉదయం జిల్లాలోని వేమూరు మండలం జంపని వద్ద ఆటో బోల్తాపడింది. దీంతో నలుగురు అయ్యప్ప భక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో 15 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మృతులు కృష్ణా జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భవన కార్మికులకు రూ. 6 లక్షల బీమా-పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, డిసెంబర్ 5: నియోజకవర్గంలోని భవన నిర్మాణ కార్మికులందరికీ సొంత ఖర్చులతో ఆరు లక్షల రూపాయల బీమా పాలసీలు అందజేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రకటించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ? ప్రతి కార్మికుడు న్యాక్ ద్వారా ఇస్తున్న శిక్షణలో తన నైపుణ్యాన్ని పెంపొందించుకొని, మన దగ్గరనే కాకుండా ఇతర దేశాల్లో ఉన్న అవకాశాలను కూడా అందిపుచ్చుకోవాలన్నారు. మేస్త్రి, సెంట్రింగ్, ప్లంబర్, ఎలక్ట్రికల్, కార్పెంటర్, ఒడ్డెర, వెల్డర్స్ ఇలా భవన నిర్మాణంలో అన్ని రంగాలకు చెందిన కార్మికులు లేబర్ కార్డు తీసుకోవడం ద్వారా ప్రభుత్వం కల్పించే అన్ని ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు. కార్మికులు కొంత ఆశ్రద్ధతో కార్డు తీసుకోకపోతే అకస్మాత్తుగా వచ్చే ఇబ్బందులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందకుండా పోతుందని, ఈ సదస్సుకు వచ్చిన ప్రతి కార్మికుడికి నేనే డబ్బులు కట్టి లేబర్ కార్డు ఇప్పిస్తానన్నారు.

అంతేకాకుండా కార్మికులు కూడా ఎప్పటికప్పుడు భవన నిర్మాణ రంగంలో వస్తున్న మార్పులను గ్రహించి తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. నైపుణ్యాన్ని పెంపొందించుకునే కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం న్యాక్ ద్వారా ఉచితంగా ఇవ్వడమే కాకుండా, శిక్షణ సమయంలో భత్యం కూడా ఇస్తుందని, ఈ అవకాశాన్ని కార్మికులందరూ ఉపయోగించుకొని అభివృద్ధిలోకి రావాలని సూచించారు. సమావేశంకు వచ్చిన కార్మికులకు అప్పటికప్పుడే లేబర్ కార్డు యొక్క ఫారం అందజేసి, వాటిని మీసేవ వారికి డబ్బులు ఇచ్చి ఆన్లైన్ చేయాల్సిందిగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు బండారి స్రవంతి-శ్రీనివాస్, బాలాజీ రావు,పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ పుదరి చంద్ర శేఖర్,మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ చందర్ రావు, తిప్పారపు దయాకర్, గుడుగుల సతీష్, రమేష్,శంకరయ్య,వెన్నం రవి, పల్లె మధు, విక్రమ్, ప్రేమ్,నట్రాజ్, మనోజ్,శ్రీనివాస్,చిట్టిబాబు, శ్రీకాంత్,తక్డీర్, తెరాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో ఆ కుంభకోణంపై ఈడీ విచారణ షురూ.. 26 మందికి నోటీసులు!

అమరావతి డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇటీవల కాలంలో దూకుడు పెంచింది. వివిధ రాష్ట్రాల్లో కుంభకోణాలు మనీలాండరింగ్ తదితర వ్యవహారాలపై భారీ ఎత్తున దృష్టి సారించింది. విచారణను వేగవంతం చేస్తోంది.ఈ నేపథ్యంలో ఆంధ్రప్ర

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేద్దాం

జగిత్యాలకు జైత్ర యాత్రగావేల సంఖ్యలో తరలి వెళ్దాం!-ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 5 : (నేటినిజం ప్రతినిధి): ఈనెల 7 న సీఎం కేసీఆర్ జగిత్యాల లో పర్యటన నైపద్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తారని, ఆ సభకు విజయవంతం చేయాలని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. సోమవారం శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు వేములవాడ పట్టణ, అర్బన్, రూరల్, కొనారావుపేట, చెందుర్తి, రుద్రంగి మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ ఈ సభకు సంబంధించి జన సమీకరణకు నియోజక వర్గం నుండి వేల సంఖ్యలో తరలి రావాలని కోరారు. కేంద్రం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తూ వున్నదని, కేంద్రానికి అనుకూలంగా లేని రాష్ట్రాలపై దాడికి దిగుతోంది అన్నారు. దీనిని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొందాం అన్నారు. సెస్ ను కాపాడుకుని మనమందరం పునరంకితం అయ్యి వినియోగదారులకు పరిపూర్ణమైన సేవ చేయడం కోసం పాదర్శకంగా పని చేసే అభ్యర్థులను ఎన్నుకొని సెస్ ను తెలంగాణా రాష్ట్ర సహకార సంఘాలకు ఒక దిక్సూచిగా చూపుదామన్నారు. వినియోగదారుల ఆంక్షలు, హక్కులు నెరవేరేది సహకార సంఘాల్లో మాత్రమేనని, సహకార సంఘం వున్న చోటే వినియోగదారులకు న్యాయం జరుగుతుందన్నారు. . పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా వుంటుందన్నారు. పార్టీలో నెంబర్ ఒకటి, రెండు వుండవని సేవలే ఉంటాయన్నారు. .సెస్ ఎన్నికల్లో మంచి అభ్యర్థులను ఎన్నుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఎవరి జాగాలో వారు ఇండ్లు కటుకునే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, దళిత బంధు కూడా 1500 మంజూరయ్యాయి అని మొదటి విడతలో మరో 500 పారదర్శకంగా మంజూరీ చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బహిరంగ సభ వేములవాడ నియోజకవర్గ పరిశీలకులు నారదాసు లక్ష్మణ్ రావు , జెడ్.పి చైర్మన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి , ఎం.పి.పిలు బూర వజ్రమ్మ , బైరగోని లావణ్య , జెడ్.పి.టి.సిలు యేష వాణి , మ్యాకల రవి , మార్కెట్ కమిటీ చైర్మన్లు మిర్యాల ప్రభాకర్ రావు , ఏనుగుల శ్రీనివాస్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గడ్డం హనుమాండ్లు , ఏనుగు మనోహర్ రెడ్డి , టి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు , వివిధ మండలాల టి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు మల్యాల దేవయ్య , మ్యాకల ఎల్లయ్య , గోస్కుల రవి , ఊరడి ప్రవీణ్ , దయ్యాల కమ లాకర్ , కౌన్సిలర్లు సర్పంచులు, ఎం. పి.టి.సి.లు, ప్రజా ప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే సంక్రాంతి నాటికి డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

వెదక్, డిసెంబర్ 5 నేటినిజం ప్రతినిధి):వచ్చే సంక్రాంతి నాటికి జిల్లాలో ప్రగతిలో ముగింపు దశలో ఉన్న 1,061 డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణాలను పూర్తి గావించి ప్రారంభానికి సిద్ధం చేయవలసినదిగా అదనపు కలెక్టర్ రమేష్ పంచాయత్ రాజ్ ఈ ఈ సత్యా రెడ్డిని ఆదేశించారు. చివరి దశలో ఉన్న ఇండ్లను అన్ని మౌలిక వసతులతో వేగవంతంగా సిద్ధం చేసి లబ్ధిదారులకు పంపిణి చేయుటకు వీలుగా సమన్వయం చేయుటకు జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ ను ప్రత్యేక అధికారిగా నియమించామని అన్నారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ ప్రగతిని సోమవారం తన ఛాంబర్ లోఇరువురితో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాకు 5,254 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా ఇంతవరకు 3,665 ఇళ్లకు పరిపాలనా ఆమోదం ఇచ్చి 2,344 ఇండ్లు పూర్తి గావించామని, మరో 1,061 ఇండ్ల ప్రగతి చివరి దశలో ఉన్నాయని అన్నారు. వచ్చే జనవరి 15 నాటికి ప్రగతిలో ఉన్న డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తిగావించి ప్రారంభానికి సిద్ధం చేయవలసినదిగా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి ఆదేశించారని అన్నారు. అందుకనుగుణంగా ఇండ్ల కాలనీలకు విద్యుత్, నేటి సరఫరా, మురుగునీరు, అప్రోచ్ రోడ్ వంటివి అన్ని మౌలిక వసతులు కల్పించి దశలవారీగా పూర్తైన ఇండ్లను సంక్రాంతి వరకు పంపిణి చేయుటకు వీలుగా కార్యాచరణ రూపొందించకోవలసినదిగా ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని 10 మండలాలలో 1061 ఇండ్ల నిర్మాణం చివరి దశలో ఉన్నాయని అన్నారు. రామాయంపేట్ లో 304, చేగుంటలో , మెదక్ లో 125, చేగుసంతలో 108 నిజాంపేట మండలంలో 152, పాపన్నపేట లో 104, ఎల్దుర్తి మండలంలో 149, మనోహరాబాద్ లో 72, నర్సాపూర్ లో 30, మాసాయిపేట లో ఒకటి ఉన్నదని అన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి జాబితా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పనుల పురోగతిని ప్రతివారం సమీక్షిస్తానని రమేష్ తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఈ ఈ సత్యా రెడ్డి, హోసింగ్ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిల్లాలో పని చేస్తున్న హోమ్ గార్డ్స్ కి స్వెట్టర్స్ అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 5 : (నేటినిజం ప్రతినిధి): జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పని చేస్తున్న 203 మంది హోమ్ గార్డ్స్ కి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే స్వెట్టర్స్ పంపిణి చేశారు. ఎస్పీ ప్రత్యేక చొరవతో హోమ్ గార్డ్స్ సిబ్బందికి మునుపెన్నడు లేనివిధంగా స్వెట్టర్స్ అందించడం జరిగింది. నిరంతరం ఎండనకా, వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి ఈ స్వెట్టర్స్ వారికి అత్యవసర సమయాలలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు...

ఈ కార్యక్రమంలో హోమ్ గార్డ్ ఇంచార్జ్ ఆర్.ఐ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ హోమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు...

ఆ నాలుగు జట్లలో ఒకటి వరల్డ్ కప్ గెలుస్తుంది : లియోనల్ మెస్సీ



న్యూఢిల్లీ, డిసెంబర్ 5: : ఫిఫా వరల్డ్ కప్‌లో గ్రూప్ మ్యాచ్‌లు ముగిశాయి. కీలకమైన నాకౌట్ మ్యాచ్‌లు మొదలుకానున్నాయి. ఇప్పటికే నాలుగు జట్లు క్వార్టర్ ఫైనల్ బెర్తు ఖరారు చేసుకున్నాయి. నెదర్లాండ్స్, అర్జెంటీనా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్ జట్లు 16వ రౌండ్‌లో గెలిచి క్వార్టర్‌లోకి దూసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో విజేతగా నిలిచే జట్టు ఏది? అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ సందర్భంలో అర్జెంటీనా కెప్టెన్ లియోనల్ మెస్సీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అర్జెంటీనాతో కలిపి నాలుగు జట్లలో ఒకటి వరల్డ్ కప్ ట్రోఫీ ని ముద్దాడుతుందని మెస్సీ జోస్యం చెప్పాడు. బ్రెజిల్, ఫ్రాన్స్, స్పెయిన్ తన ఫేవరెట్లని మెస్సీ తెలిపాడు. కామెరూన్‌తో ఓడిపోవడం తప్పితే బ్రెజిల్ ఆటగాళ్లు అద్భుతంగా ఆడుతున్నారు. ఆ జట్టు వరల్డ్ కప్ ఫేవరేట్లలో ముందుంటుంది అని మెస్సీ అభిప్రాయపడ్డాడు.

16వ రౌండ్ మ్యాచ్‌లో అర్జెంటీనా 2-1తో ఆస్ట్రేలియాను ఓడించి క్వార్టర్ బెర్త్ ఖాయం చేసుకుంది. సెమీస్ ఫైనల్ బెర్తు కోసం జరిగే పోరులో ఆ జట్టు నెదర్లాండ్స్‌తో తలపడనుంది. టోర్నీ మొదటి మ్యాచ్‌లోనే సౌదీ అరేబియా చేతిలో 2-1తో అర్జెంటీనా ఓడిపోయింది. ఆ తర్వాత వరుసగా మూడు మ్యాచుల్లో మెక్సికో, పోలండ్, ఆస్ట్రేలియాపై గెలిచింది. 16వ రౌండ్‌లో ప్రతి జట్టు ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. గెలిచిన జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరతాయి. అందులో గెలిచిన 4 జట్లు సెమీఫైనల్లోకి అడుగుపెడతాయి. ఫైనల్‌కు చేరిన రెండు జట్లు డిసెంబర్ 18వ తేదీని జరిగే టైటిల్ పోరులో తలపడతాయి.

బీజేపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, డిసెంబర్5: బీజేపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి హెచ్చరించారు. నలబై ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నామని, ఏనాడు వ్యక్తిగత దూషణకు దిగలేదని, కానీ బ బీజేపీ నేతలు నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. విమర్శలకు కూడా ఓ హద్దు ఉంటుంది. ఇన్నేండ్ల రాజకీయ జీవితంలో ఏనాడు వ్యక్తిగత దూషణలకు దిగలేదు. ఎన్నికల సమయంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకోవడం కామన్. కానీ గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, మహిళలు, చిన్న పెద్ద, అనే తేడా లేకుండా బీజేపీ నేతలు నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు. నిన్న జరిగిన నిర్మల్ సభలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. వారిలా మేము తిట్టదలు చుకోలేదు.. మాకు సంస్కారం ఉందన్నారు.

అభివృద్ధి పై విమర్శలు చేయండి, ఫలానా వ్యక్తి ప్రభుత్వ పథకాలు రాలేదని చూపించండి తప్పులేదు. కానీ వ్యక్తిగత దూషణలు అది కూడా అన్ పార్లమెంటరీ మాటలు మాట్లాడటం వారి దిగజారుడుతనానికి పరాకాష్ట అని ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు తెలుసు. తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చెప్పే ధైర్యం ఆ పార్టీ నాయకులకు ఉందా? కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ నాయకులు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి అని డిమాండ్ చేశారు.

గడిచిన 8 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, నిర్మల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కండ్ల ముందు కనిపించలేదా? ప్రజా సంగ్రామ యాత్రలో బూతు పురాణం తప్ప ప్రజలకు పనికి వచ్చేది ఒక్క విషయం అయినా మాట్లాడారా? అని నిలదీశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, నిర్మల్ నియోజకవర్గానికి ఏం చేస్తారో చెప్పారా? బీజేపీ నేతలు స్టేట్‌మెంట్లకే పరిమితం అయ్యారు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఒక్క హామీనైనా ఇచ్చారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

రైల్వే లైన్ ఏర్పాటు ఏమైంది, బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్రాన్ని ఒప్పించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నిర్మల్‌లో సైన్స్ సెంటర్, ప్లానెటోరియం ఏర్పాటుకు నిధులు ఇవ్వాలని అడిగితే కేంద్రాన్ని కోరితే నిధులు ఇచ్చారా? అని కడిగి పారేశారు. వేలాది మందికి ఉపాధి చూపే సీసీఐ పునరుద్ధరణకు ఎలాంటి సహయసాకారాలు అందించేందుకైనా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రానికి ఎన్ని లేఖలు రాసిన కేంద్రం నుంచి ఉలుకుపలుకు లేదని మండిపడ్డారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బాసర సరస్వతీ అమ్మవారి క్షేత్ర అభివృద్ధికి ప్రసాద్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు అడిగిన కేంద్రం నుంచి సమాధానం లేదు. బీజేపీ నాయకులు మాత్రం ఇవేమి మాట్లాడకుండా తిట్టడం ధ్యేయంగా ఇక్కడ సభ పెట్టుకున్నారని ఇంద్రకరణ్ రెడ్డి ధ్వజమెత్తారు.

మహా మెట్రో బృందాన్ని అభినందించిన కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ఒక వరుస స్తంభాల ఆధారంగా హైవే ఫ్లైఓవర్ ద మెట్రో రైల్ తో అత్యంత పొడవైన డబుల్ డెక్కర్ వంతెన (3.14 కిమీలు)ను నాగ్‌పూర్‌లో నిర్మించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానాన్ని సంపాదించిన ఎన్‌హెచ్ఎఐ, మహా మెట్రో బృందాన్ని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ తన ట్వీట్లలో హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఈ ప్రాజెక్టు ఇప్పటికే ఆసియా బుక్, ఇండియా బుక్‌ల రికార్డులను సాధించిందని శ్రీగడ్కరీ పేర్కొన్నారు. ఇప్పుడు ప్రఖ్యాత అవార్డును సాధించడమన్నది మాకు గర్వకారణమైన విషయమన్నారు. ఇవన్నీ సాధ్యమయ్యేందుకు రేయింబవళ్ళు కష్టించి పని చేసిన అద్భుతమైన ఇంజనీర్లు, అధికారులు ద కార్మికులకు నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, వారికి సెల్యూట్ చేస్తున్నానని ఆయన అన్నారు.

ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు నిర్మిస్తామని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ని నెరవేర్చడమే ఇటువంటి అభివృద్ధి అని శ్రీ గడ్కరీ పేర్కొన్నారు.

మాతృమూర్తుల కొరకు బేబీ ఫీడింగ్ సెంటర్ ఎంతో ఉపయోగకరం

-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం-టౌన్ సీఐ వెంకటేష్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 5 : (నేటినిజం ప్రతినిధి): మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాయత్రి జ్యూవెల్లర్స్ వారు అందించిన సహకారంతో సోమవారం రోజున తిప్పపూర్ బస్ స్టాండ్ నందు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ. వెంకటేష్, డిపో మేనేజర్ భీంరెడ్డి గారి చేతుల మీదుగా బేబీ ఫీడింగ్ సెంటర్ ప్రారంభించారు.

టౌన్ సీ.ఐ వెంకటేష్ మాట్లాడుతూ మాతృమూర్తులు చిన్నపిల్లలకు పాలు పట్టించడానికి, మాతృమూర్తుల సౌకర్యార్థం ఇట్టి బేబీ ఫీడింగ్ సెంటర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఇట్టి బేబీ ఫీడింగ్ సెంటర్ ఏర్పాటు అనేది మంచి నిర్ణయమని అలాగే మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ట్రస్టు సభ్యులను అభినందించారు.

డాక్టర్ బెజ్జంకి రవీందర్ మాట్లాడుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా చేసే అన్నదాన, సేవాకార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. డిపో మేనేజర్ భీంరెడ్డి మాట్లాడుతూ, మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ ఆర్.టి.సి బస్ స్టాండ్ నందు ఎండాకాలంలో వేసవి తాపం తీర్చడానికి చలివేంద్రం దివ్యానీగులకు ఉచిత బస్సు పాసులు ఇప్పించడం అలాగే ఈరోజు బేబీ ఫీడింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నగుబోతు రవీందర్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోటరాజు, గుండ ప్రసాద్, దిలీప్, రాజేందర్, బిక్షపతి నాగుల చంద్రశేఖర్, జూలపల్లి రాజు, ఆర్టీసీ సిబ్బంది శ్రీనివాస్ యాదవ్, బస్సు పాస్ లైన్ ఛార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయడానికి ప్రజదివాస్ - జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 5 :(నేటినిజం ప్రతినిధి): .బాధితులకు న్యాయం చేయడానికి ప్రజదివాస్ కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ లో ప్రజల వద్ద నుండి 14 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది అని ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్ ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి చట్టప్రకారం సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది అన్నారు.. సివిల్ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించడం జరిగింది అని అన్నారు. భూమిని నమోదు చేయమని లేదా పౌర వివాదాలకు పాల్పడాలని మరియు పరిష్కారాలు చేయమని పౌరులను ఎవరైనా బెదిరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాము మరియు ఇలాంటి సంఘటనలకు సంబంధించి ప్రజలు మా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు..సివిల్ తగాధల్లో ఏ అధికారి కూడా తలదూర్చకుడదని ఏ అధికారి ఐన సివిల్ తగాధల్లో ఇబ్బందికి గురిచేస్తే నేరు గా జిల్లా పోలీస్ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చు అని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.